నవతెలంగాణ
వరంగల్
1
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలకు హాజరై హనుమకొండ జిల్లా నివేదికను ముఖ్య అతిథులు,పార్టీ పెద్దలు, ప్రతినిధుల సమక్షంలో ప్రవేశపెడుతున్న జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి.

హామీలపై మాట తప్పిన ప్రభుత్వంపై తిరుగుబాటు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల నుంచి తిరుగబాటు తప్పదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరిట మభ్యపెట్టి ప్రజలను బురిడి కొట్టించిందన్నారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి 400 రోజులు గడిచినా సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అస్పష్టమైన నిర్ణయాల వల్ల అధికారులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. గ్రామ సభల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పి దాటవేస్తూ వచ్చారన్నారు. తీరా సీఎం రేవంత్ రెడ్డి మార్చి 31న నాటికి 4 పథకాలు అందజేస్తామని చెప్పి మోసగించాడని విమర్శించారు. గడిచిన యేడాది పాలనలో ఏఒక్క సంక్షేమ పథకం సంపూర్ణంగా అమలు చేసిన పాపానపోలేదన్నారు. ప్రధానంగా రుణ మాఫీ 30 శాతం మంది రైతులకు అందలేదని, బోనస్ 10 శాతం కూడా చెల్లించలేదన్నారు. రైతు భరోసాపై మాట తప్పాడన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసాతో రైతు కూలీలను దగా చేశాడని దుయ్యపట్టారు. గ్రామ సభల్లో ప్రజలు చూపించిన నిరసన ప్రారంభం మాత్రమేనని భవిష్యత్‌లో సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగలేరని స్పష్టం చేశారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, యువకులు, ఉద్యోగులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వం భవిష్యత్‌లో తీవ్ర నిరసనలు, తిరుగుబాటు ఎదుర్కొకతప్పదని హెచ్చరించారు.

ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం చూపా లని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్య క్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజే శారు.ఈ సందర్భంగా మొత్తం 85 వినతులను స్వీకరించారు.ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు కష్ణ రెడ్డి, ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఎంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ అంబేద్కర్ సంఘం, ఆర్ఎస్పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రధానంగా నిలిచిపోయిన ఇంటిగ్రేట్ మార్కెట్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అనుభవజ్ఞులైన సీనియర్ వైద్యాధికారిని సూపరిండెంట్‌గా నియమిం పచేయాలని, పలు సమస్యలతో కూడిన పత్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదకు వారు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మర్పట్ల అంజయ్య, ప్రభాకర్, కనుకయ్య, వివేక్,రాజు, అమర్ లింగయ్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

అధికారులకు ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మండల పరిషత్ కార్యాలయంలో తమ సేవలు అందించి నందుకు పలువురికి ప్రశంస పత్రాలు పొందారు. గణ తంత్ర దినోత్సవం సంద ర్భంగా జిల్లా కలెక్టర్ చే అందుకున్నారు. ఉత్తమ సేవ కనబరిచిన జిల్లా కలెక్టర్ వారిని అభినందించార. వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ రామ్మూర్తి, వైద్యులు డాక్టర్ భరత్, పోస్టుమార్టం నుండి సుదర్శను, సెక్యూరిటీ భాస్కర్ ఎఎస్ఎం, అన్నపూర్ణ రచన సెక్యూరిటీ చంద్రయ్య శ్రీమాన్‌తో మొత్తం 20 మందికి ఉత్తమ సేవలు కనబరిచినందుకు గుర్తింపు లభించింది. చెన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి , కట్య్రాల కార్యదర్శి శ్రీనివాస్, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావులతో రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన బీఎల్ఓ కారోబార్ చందర్‌లకు గుర్తింపు లభించింది. జిల్లా కలెక్టర్‌చే ప్రశంస పత్రాలు అందజేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి సంగెం మండలంలోని లోహిత గ్రామానికి చెందిన అడ్డగట్ల దుర్గారావు- సునీత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.పది వేల నూట పదహారు, అలాగే అదే గ్రామానికి చెందిన నాగినేని కిషన్ రావు - స్రవంతి దంపతులు ఆలయ అభివృద్ధికి తమ వంతుగా రూ.10.116 లు విరాళంగా సోమవారం అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం: మంత్రి కొండా సురేఖ

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ ఓ సిటీ మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మాదిగ, మాల ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ అన్ని రాష్ట్రాలలో అమలు జరగాలని, ఎన్నో ఏండ్లుగా అణగారిన జాతుల్లో అభివృద్ధి జర గాలని, మంద కృష్ణ నాయకత్వంలో 30 ఏండ్ల సాగుతున్న ఉద్యమం గుర్తించి అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ తీర్పును అందరూ గౌరవించాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరు లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ కొకన్వీనర్ లింగాల ఇమ్మానియల్, ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకులు పోలెపాక యాదగిరి ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిలివేరు శ్రీనివాస్, దండోరా నాయకులు జ్ఞానసాగర్, దడిపల్లి ప్రవీణ్, వొస్కుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే డివిజన్‌తోపాటు బస్టాండ్ ఏర్పాటుకు కృషి..

- రైల్వే జీఎంకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

కాజీపేట బస్టాండ్, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరిలు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌ను కలిసి కోరారు. సోమవారం ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్‌కుమార్ జైన్‌ను, డీజీఎం ఉదయ్‌నాథ్ కోట్లను కలిశారు. కాజీపేట రైల్వే డివిజన్, కాజీపేట రైల్వే జంక్షన్ ఆవరణలో నూతన బస్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అతిపెద్ద నగరమైన వరంగల్ నుండి హైదరాబాద్‌కు వెళ్లాలంటే కాజీపేట మీదుగా వెళ్లాల్సి వుంటుందన్నారు. ప్రజా రవాణా దృష్ట్యా ప్రజలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాజీపేట ప్రధాన రహదారి వెంట వున్న రైల్వే స్థలాన్ని టీజీ ఆర్టీసీకి కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం నూతన బస్టాండ్ నిర్మాణానికి సిద్ధంగా వుందని తెలిపారు. కాజీపేట ప్రజల కోరిక మేరకు కాజీపేట



రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈసందర్భంగా ఈఅంశాలపై జీఎం అరుణ్‌కుమార్ జైన్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



- బోర్డు ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలి
- జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

వచ్చే ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రయోగ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించ డానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశిం చారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్ష లు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలి పారు.జిల్లా వ్యాప్తంగా 1496 మంది ప్రథమ సం, 3484 మంది ద్వితీయ సం. విద్యార్థులు మొత్తం 4980 మంది ప్రయోగ పరీక్షకు హాజరు కాను న్నారు.ఈ సారి ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుండి పర్యవేక్షిం చడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.జిల్లాలోని రెవెన్యూ, విద్యుత్, ఆర్టీసీ, విద్య వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వ హణ పకడ్బందీ గా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదే శించారు.ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియేట్ వి ద్యాధికారి (ఇన్చా ర్జి) మాధవ రావ్,డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరిం చాలని సంబంధిత శాఖల అధికారులను ఆదే శించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 156 రాగా వాటిని సంబం ధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు.ఎక్కు వగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖా స్తులు, డీఆర్డిఓ 15, జీడబ్ల్యూఎంసీ 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు.ఎక్కువగా కుటుంబ సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మరియు సఖి అధి కారికి ఎండార్స్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలె క్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీఆర్డిఓ కౌసల్యదేవి తదితరులు పాల్గొన్నారు.



మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..

మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, నూటికి నూరుశాతం చేతల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పూటకో మాట మారుస్తూ రాష్ట్ర ప్రజలను తీరని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేంతవరకు ప్రతి ఒక్క కార్యకర్త నిద్రపోకుండా శ్రమించి ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సరోజన లచ్చా నాయక్, సీనియర్ నాయకులు దండేపల్లి సైదులు, దొనికె కొమురయ్య, యూత్ నాయకులు నరెడ్ల సంతోష్, కొమ్ము రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్కల అనిల్, గడ్డం శ్రీనివాస్, యాకోబు నాయక్, మంగ్యా నాయక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ తో అణగారిన వర్గాలకు తీరని అన్యాయం

నవతెలంగాణ-పర్వతగిరి



కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు అమలు చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో అణగారిన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోందని తక్షణమే తొలగించాలని అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం లో ఏడు శాతం ఉన్న అగ్ర కులాలకు పది శాతం ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు చేయడం సమంజసం కాదన్నారు. ఏడు శాతంలో కేవలం ఐదు శాతం ఉన్న ఉన్నత వర్గాలకు చెందిన వారే వున్నారని, కేవలం రెండు శాతం పేద ప్రజలు వుంటే పది శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో విద్యాఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో అణగారిన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఆలోచనను విరమింప చేసి బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బొట్ల కనకరాజు, వల్లందాసు లక్ష్మణ్, జిల్లా అనిల్, చిన్నపెల్లి వెంకన్న, మాలోతు భద్రు, సింగారపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలం గాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నగరంలోని మహేంద్ర వీధిలో మేదరి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దారిద్రరేఖకు దిగువన ఉన్న వారి అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అర్హులైన లబ్ధిదారులలో బీసీలకు కులాలవారీగా అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ తదితర రంగాలలో వెనుకబాటుకు గురైన బీసీలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో నాయకులు భిక్షపతి, గణేష్, ప్రభాకర్, చిన్న గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డికి ప్రశంసా పత్రం అందజేత..

నవతెలంగాణ-కాశిబుగ్గ



సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డికి సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ప్రశంసా పత్రం అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ అధ్యక్షునిగా మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 300నేత్రదానాలు, 130శరీర దానాలు, అవయవ దాతల కుటుంబ సభ్యులకు సత్కారం చేయడంతో పాటు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా వయోవృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రాజమౌళి, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్ వాసికి..

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ రహీంఖాన్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆదివారం జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా రహీమ్ ఖాన్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులలో బాధ్యతగా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.



ప్రజల మన్నలను చూరగొన్న వేముల సాంబయ్య

ఘన సన్మానం..

నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపల్ కౌన్సిలర్‌గా వేముల సాంబయ్య గడిచిన ఐదేండ్లలో ప్రజల మన్నలను చూరగొన్నాడని విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ బాలుర పాఠశాల 1992 బ్యాచ్‌కు చెందిన మిత్ర బృందం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా జావెద్ మాట్లాడుతూ కౌన్సిలర్‌గా, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా వేముల సాంబయ్య ఐదేండ్ల పదవీ కాలంలో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారానికి కృషి చేశాడన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విజ్‌డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్‌డీ.జావెద్, పాత్‌ఫైండర్ స్కూల్ కరస్పాండెంట్ గోనెల భిక్షపతి, మంద ప్రకాష్, జినుకల రాజు, మురళీధర్‌రెడ్డి, దూదిమెట్ల మల్లిఖార్జున్, కంచు రవి, రాంగోపాల్, సంగెపు రమేష్, సౌరపు జనార్ధన్, మడూరి విటల్, గంధం సంతోష్, గుంటి చక్రపాణి, కొల్లూరి శ్యామ్, ఎండీ.మహమ్మద్, కిరణ్, తాళ్లపెల్లి రవీందర్ తదితర సాంబయ్య సహచర మిత్రులు పాల్గొన్నారు.

నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా చరణ్ నియామకం



నవతెలంగాణ-నర్సంపేట

నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ వరంగల్ జిల్లా చైర్మన్‌గా గనిపాక చరణ్ నియమాకమయ్యారు. సోమవారం ఉప్పల్ శిల్పరామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కమిషన్ ఫౌండర్, చైర్మన్ ఎంవీఎల్ నాగేశ్వరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బునేడు బలరాజు, డాక్టర్ భాస్కర్ పవర్ ఈమేరకు చరణ్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. 15 ఏండ్లుగా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న చరణ్‌కు ఈ చైర్మన్ పదవీని అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా చరణ్ మాట్లాడుతూ వినియోగదారులకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించి నాణ్యమైన వస్తువులు అందజేలా కృషి చేస్తానని చెప్పారు. చరణ్ నియమాకం పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు.

అయోడిన్ లోపంపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

అయోడిన్ లోపం నివారించడానికి అవగాహన పెంచుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పి.ప్రకాష్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐటీసీ, ఆశీర్వాద్, స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ శిబిరం నిర్వహించారు. అయోడిన్ లోపం, రుగ్మతలు, పౌష్టికాహారం అవశ్యకత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కౌమర బాలబాలికలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. పరటి తోటలో సీజన్ పండ్లు, కూరగాయలను, ఆకు కూరలను క్రమం తప్పకుండా తినాలన్నారు. కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.దయాకర్ మాట్లాడుతూ ఆయోడిన్ ఉప్పు లోపం వల్ల థైరాయిడ్, గాయిటర్ వంటి వ్యాధులు వస్తాయన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలన్నారు. ప్రతి ఆశ కార్యకర్త తను ఆరోగ్యంగా ఉంటూ పరిధిలోని కుటుంబాలను ఆరోగ్యంగా ఉండేలా సూచనలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీవో ఏ.శ్రీనివాసరావు, సీహెచ్ రాజేందర్, జయరాజు, ఏ.వసంత, ఎస్.సరోజ, జీ. నవీన్ చంద్ర, ఇన్సిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, నర్సంపేట ఓఆర్‌డబ్ల్యూ ఉషా, కొమ్ముల, వినయక్ కుమార్ తదితర ఆశలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 127 దరఖాస్తులు కలెక్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వైవి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్‌రమేష్, డాక్టర్ నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పదోన్నతి అర్హత పరీక్షను పరిశీలించిన సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐగా పదోన్నతికై మడికొండ పోలీస్‌శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్హత పరీక్షను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. భద్రాద్రి, కాళేశ్వం జోన్ల పరిధిలో వివిధ పోలీస్ స్టేషనలలో విధులు నిర్వహిస్తున్న 108 సివిల్ హెడ్‌కానిస్టేబుల్లకు అందజేసే ఏఎస్ఐ పదోన్నతికై సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో అర్హత పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలో అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్ఐగా పదోన్నతి కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ఈ సందర్భంగా శిక్షణార్థుల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోధన బోర్డులను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ పటాలం కామాండెంట్ రాంప్రకాష్, అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,కిషన్ పాల్గొన్నారు.

నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈనెల 28న మంగళవారం ములుగురోడ్డు, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. ఆక్సీస్ బ్యాంకులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్ల నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.20 వేల వేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల జిరాక్స్ కాపీలతో ఉదయం10.30 గంటలకు జాబ్ మేళాకు హాజరుకావాలని వివరాలకు 7893394393లో సంప్రదించాలన్నారు.

ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో బాలుడు అపస్మారక స్థితికి చేరుకున్న సంఘటన మండలంలోని దండేపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జన్ను రితిక్ తన తండ్రి ద్విచక్ర వాహనంపై వెళుతున క్రమంలో వాహనం ముందు టైరు పంక్చర్‌కావడంతో అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో రితిక్ తలకు బలమైనగాయాలై అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికులు 108కు సమాచారం అందించి సీపీఆర్ చేస్తూ 108సిబ్బంది విద్యాసాగర్, పైలెట్ రాజు, ఈఆర్‌సిపి డాక్టర్ మౌనికలు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిందే

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అల్లం నారాయణ అక్రిడిటేషన్లు ఇప్పిస్తే ప్రస్తుత ప్రభుత్వం కోత పెట్టేందుకు సిద్ధమైందని, ఒక వేళ అదే జరిగితే పోరాటాలకు సిద్ధమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీ యు డ బ్ల్యూ జే(హెచ్-143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ హెచ్చరించారు.టీయూడబ్ల్యుజే (హెచ్-143) జిల్లా కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ లెనిన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులను యూనియన్ కడుపులో పెట్టుకుని కాపాడుకుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ, మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, పొగాకుల ప్రభాకర్‌గౌడ్, బూరం ప్రశాంత్, తాళ్లపల్లి వేణుగోపాల్, సుంచు రామరా జు, గొట్టే వెంకన్న, సంపేట సుధాకర్, దుంపల పవన్, ఆరెల్లి కిరణ్, చింతల సత్యనారాయణ, బి.దేవేందర్,గోకారపు శ్యామ్‌కుమార్, సిరిమల్లె సదానందం, బుడిగే శ్రీనివాస్, రాజేందర్, మైదం సుధాకర్, హింగె రాజేశ్వర్ రావు, కర్నాకర్, బండారి సతీష్, బానాల ధన్ రెడ్డి, బొమ్మగాని ఆదర్శ్, అప్పని సిద్దు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోతులనడుమ వద్ద హైవే రోడ్డుపై జరిగింది. ఈ ప్రమాదంలో సురారం గ్రామానికి చెందిన బచ్చు రాజేశ్వర్ రావు (52) అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేశ్వరరావు హుజురాబాద్ వెళ్లి సూరారం వస్తుండగా, వరంగల్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి సతీమణి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

టీజీవోల డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. సోమవారం సాయంత్రం టిజీవో భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమఫలాలను పేదలకు అందించడం కోసం చిత్తశుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్‌రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ.శ్రీనివాసరావు, ఆర్డీవో రమేష్‌రాథోడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, డీఆర్‌డీవో మేన శీను, సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు కోలా రాజేష్, కిరణ్మయి, అస్నాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డిలు పాల్గొన్నారు.

దరఖాస్తులను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

నాలుగు పథకాలకు కొత్త దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, నూతన రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాల కొరకు ప్రజాపాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తిచేసి చేయాలన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ నాలుగుపథకాలపై జరిగిన సమీక్ష సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసాలో వ్యవసాయేతర భూములను గుర్తించకుండా ఏమైనా మిగిలిఉన్నట్లయితే వాటిని త్వరగా నమోదు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తుల ను పరిశీలిం చి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, రేషన్‌కార్డుల కొరకు, కార్డులలో చేర్చడానికి తీసివేయడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నమోదు చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను కూడా త్వరగా పరిశీలించి నమోదు చేయాలని, ఏమైనా తప్పులు జరిగితే ఇప్పుడే సరిదిద్దాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య ,ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ విద్యా సంస్థలను మూసివేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సుబేదారి

వీఎంసీ విద్య సంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్నటువంటి వీఎంసీ ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అకాడమీల పేరుతో అందులోనే కళాశాలను ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారన్నారు. ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో పైన పెట్టి అందులోనే కాలేజీని అకాడమిలను నడుపుతూ పేద విద్యార్థుల దగ్గర వేల రూపాయల్లో లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కొత్త కొత్త కోర్సుల పేరుతో ప్రభుత్వ నియమానిబంధనలు పాటించకుండా విద్యార్థులను అక్రమంగా అడ్మిషన్లు చేర్చుకుంటున్నారన్నారు. ఈ విషయంపై గతంలోనే హన్మకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డిఐఈఓకు చెప్పిన పట్టించుకోకుండా వీఎంసీ విద్య సంస్థలకు కొమ్ముకాస్తున్నారన్నారు. ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే హనుమకొండ నగరంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా చిలరేగి పోతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అనుమతులు లేకుండా అకాడమీలు ఏర్పాటు చేసుకొని అందులోనే కళాశాల ను నడిపిస్తున్న విఎంసి కళాశాల యజమానంపై చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాలను అకాడమీలను మూసివేయలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, మల్లేష్ అభిషేక్, పవన్, నాగరాజు, రాహుల్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

టాటాఏస్-ఆర్టీసి బస్సు ఢీ -10మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమలాపూర్

ఆర్టీసీ బస్సు, టాటాఏస్ ఢీకొన్న ఘటనలో కొద్దిమందికి తీవ్ర గాయాలైనట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. సోమవారం పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హసన్‌పర్తి మండలంలోని మునిపల్లికి చెందిన 20మంది కూలీలు పనుల నిమిత్తం కమలాపూర్ మండలంలోని వంగపల్లికి వెళ్లి కూలీ పనులను ముగించుకుని వారి స్వగ్రామమైన మునిపల్లికి టాటాఏస్ వాహనంలో వెళ్తుండగా గూడూరు-అంబాల మధ్యలో హనుమకొండ నుండి కమలాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కూలీలతో వెళ్తున్న టాటాఏస్ ఎదురుగా వెళ్లి బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో మొత్తం 20 మంది కూలీలు ఉండగా 10 మందికి గాయాలైనట్లు తెలిపారు. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ప్రభుత్వం ఆర్థిక సహాయం, భరోసా కల్పిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 41 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.11.43 లక్షల విలువైన చెక్కులను సోమవారం మండలంలోని నర్సింహులగూడెంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గతంలో ఎమ్మెల్యేలు, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామానికి తిరుపతయ్యకి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే సుబేదారిలో అందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, గంటా నరేందర్ రెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాయపురం సాంబయ్య, పోలేపల్లి శంకర్ రెడ్డి, గ్యాదరి భాస్కర్, ఇల్లందుల ఎలీషా, నాయకులు గడ్డం సాయిగౌడ్, కత్తి సుధీర్‌గౌడ్, అనుబంధ సంఘాలు, నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టు : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు

పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూర్ గ్రామాన్ని సోలార్ విద్యుత్ ఉత్పత్తి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా సంబంధిత శాఖ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ద్వారా ఇంటింటికి విద్యుత్ సరఫరా, వ్యవసాయ మోటార్లకు కూడా సౌరవిద్యుత్ ఇవ్వడంలక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సోలార్‌పైలెట్ ప్రాజెక్టు ద్వారా నాణ్యమైన సౌర విద్యుత్ అందుతుందని అన్నారు. గ్రామ ప్రజల ఈ అవకాశాన్ని సభ్యులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఆత్మకూరులో 1825 గృహ సర్వీసులకు సుమారు 20 కోట్ల అంచనా వ్యయం తో సోలార్ పవర్ ప్యానెల్ ద్వారా ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో ఇస్తున్న అప్లికేషన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వినియోగదారులతో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ విద్యుత్ సూపర్డెంట్ ఇంజనీర్ వెంకటరమణ, ఏసిపీ సతీష్ బాబు, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సీఐ సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్,



మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి పరికరాల వాసు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ భయ్యా కుమారస్వామి, ,డివిజనల్ ఇంజనీర్ స్వామి నాయక్, నవీన్ కుమార్ రెడ్డి, హనుమకొండ కోఆర్డినేటర్ మహేందర్ రగడ్డి, ఆత్మకూరు, దామెర పరకాల ఏఈలు వెంకటేశ్వర్లు, రమేష్ ,రాజు సబ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన విద్యార్థులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-దామెర

విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసి గాయపరిచిన సంఘటన దామెర మండలంలోని ఒగ్లాపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్నది. పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న జి.కౌశిక్ పై అదే పాఠశాలలోని ఎనిమిది మంది విద్యార్థులు దాడి చేయడాన్ని విద్యార్థి తండ్రి రవి 8 మంది విద్యార్థులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి తండ్రి రవి మాట్లాడుతూ తన కుమారునిపై రెండుమార్లు దాడి చేసి గాయపరిచారని దాడి చేసిన విద్యార్థులపై చట్టపరంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ సమ్మయ్యను వివరణ కోరగా దాడి జరిగినది వాస్తవమేనని పూర్తిస్థాయిలో విచారించి దాడి చేసిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి సైతం విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన పద్మశాలీలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పద్మశాలీలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణను సోమవారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పత్తిపాకలో నిర్మిస్తున్న పద్మశాలీ కమ్యూనిటి భవనంకు అదనంగా మరిన్ని నిధులు కావాలని వారు ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీఇచ్చినట్లు తెలిపారు.దీంతో ఎమ్మెల్యేకు పద్మశాలీ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందగట్ల ప్రకాశం, గుర్రం రమేష్, కందగట్ల సూర్యనారాయణ గుర్రం కుమారస్వామి, కందగట్ల తిరుపతి, బంక ప్రవీణ్, కందగట్లనవీన్, బంక భిక్షపతి కందగట్ల రాజ మొగిలి, శ్రీధర్ చంద్రప్రకాష్,శివరాజు వెంకటేష్, శ్రవణకుమార్ పాల్గొన్నారు.

ఓపిఎస్ అమలుకు వినతి

నవతెలంగాణ-వేలేరు



పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) అమలుకు పిఆర్టియు- టిఎస్ మండల అధ్యక్షులు రొడ్ల భాను ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యద ర్శి పతంగి సమ్మయ్యల ఆధ్వర్యం లో సంఘ బాధ్యులు తహసిల్దార్, ఎంపీడీవో లకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా రొడ్ల భాను ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భద్రత లేని ఎన్‌పీఎస్‌లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను యుపిఎస్‌కి కాకుండా సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చే స్తూ వినతిపత్రాన్ని తహసిల్దార్ కోమి, ఎంపీడీఓ లక్ష్మీ ప్రసన్నలకు అందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు-టిఎస్ మండల కార్యదర్శి ఎస్ పీటర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ ప్రవీణ్ కుమార్, ఎండి ఇస్మాయిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, మహిళా ఉపాధ్యక్షులు ఎస్ సుజాత తదిత రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీఓగా విజయ్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



76వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా హన్మకొండ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్ ఉత్తమ ఎంపీడీఓగా పురస్కారం అందుకున్నారు. వీరితోపాటు ఎంపీఓ జి.రవిబాబు ఉత్తమ ఎంపీఓగా, దండేపల్లి గ్రామ పంచాయితీ సెక్రెటరీ అఖిల ఉత్తమ గ్రామ కార్యదర్శి అవార్డు అందుకున్నారు. ఎల్కతుర్తి మండలానికి చెందిన అధికారులకు మూడు అవార్డులు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అధికారులను అభినందిం చారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, మండ ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, దండేపల్లి పంచాయతీ సెక్రటరీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

హైదరాబాద్‌కు లక్షలాదిగా తరలిరావాలి

మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్

నవతెలంగాణ-నక్కలగుట్ట



ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే నిర్వహించనున్న 'లక్ష డప్పులు-వేయి గొంతులు కార్యక్రమానికి మాదిగ, ఉపకులాలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు మాదిగలు పిలుపునిచ్చారు. సోమవారం హంటర్‌రోడ్ న్యూశాయంపేటలో జరిగిన సమావేశానికి వారు హాజరై మాట్లా డుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్యసంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, నాయకులు ధర్మారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధునికి నివాళి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు గోలి నారాయణ రెడ్డి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృ తుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకున్నారు. వారి నుండి తీసుకున్న 89 దరఖాస్తుల సమస్యలు పరి ష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితుల నుండి ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితుల సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సంబధిత పో లీస్ అధికారులను ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు.

టీజీవో డైరీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీజీవో డైరీ ప్రతి సంవత్సరం అందుబాటులోకి తె స్తున్నారని, ఆర్గనైజేషన్ పనితీరు, కార్యక్రమాలను సమీక్షించడానికి, ఉద్యో గుల శ్రేయస్సుకు ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. డైరీలో ప్రభుత్వ నిర్ణయాలు, జీవోలు, సమకాలీన అంశాలకు సంబంధించిన సమాచారం ఉందని అన్నారు. తమ సంఘం అభివృద్ధికి సహకారం అంది స్తున్న జిల్లా కలెక్టర్‌కు టీజీవో ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ల అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ సంఘం నాయకులు నరేష్, మధుసూదన్, సునిత, మల్హార్‌నాయక్, కుమారస్వామి, శ్రీనాథ్, విజయభాస్కర్, తిరుపతి, శ్రీనివాస్, పలువురు ప్రభుత్వ అధికా రులు, టీజీవో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులందరూ సమన్వయంతో పని చే యాలని, విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ జిల్లాఅభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు అడిషనల్ కలెక్టర్ లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీవో రవి, సంఘం జిల్లా అధ్యక్షులు రామక రవీందర్, ఉపా ధ్యక్షులు దేవేందర్, కోశాధికారి రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసా చారి, పవనసూరి రిషిత, కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఎల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జెడ్పీ సీఈవో, జిల్లా అదనపు కలెక్టర్‌గా కొనసాగుతున్న ఎల్ విజయలక్ష్మి భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆమెకు మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, ఆర్ఐ భాస్కర్, టీపీఓ సునీల్, ఏఈ మానసతోపాటు మున్సిపల్ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సెగ్గం సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి



ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సెగ్గం సిద్దు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఉపాధ్యక్షులుగా కోల రాజమల్లు, ప్రధాన కార్యదర్శి గా కెక్కర్ల శ్రీను వాస్, సహాయ కార్యదర్శి గాచాగర్ల రమేష్, కోశాధికారిగా మధుసూదన్, కార్యవర్గ సభ్యులు గా సాంబశివ రావు,పెరుమాండ్ల చంద్రమౌళి, గండి శ్రీనివాస్, మంగలపెల్లి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన నగునూరి బాబుకు చెందిన గేదె సోమవారం ఉదయం మేత కోసం బయటికి వెళ్ళగా విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాతపడింది. సుమారు రూ.50వేల విలువగ గేదె మృత్యువాత పడిందని, తనకు నష్టపరియం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యో గాల పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువకులకు బీఆర్ఎస్ మండల ప్ర ధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు సరైన మెటీరియల్ లేక ఇబ్బందులు పడుతున్నట్టు తన దృష్టికి రావడంతో స్టడీ మెటీరియల్ అందజేసినట్టు చెప్పారు. కష్టపడి చదివి ఉన్నత స్థానంలోకి వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు మాదరి రాజు, దేవేందర్, శ్రీకాంత్, శేఖర్, రాజేందర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవస్థానం ఈవోగా మహేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహాదేవపూర్



దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పూర్తిస్థాయి కార్యనిర్వహణాధికారిగా సోమవారం ఎస్ మహేష్ బాధ్యతలు స్వీకరిం చారు. ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి మారుతి నుండి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్, ఆలయ సిబ్బంది, దేవస్థానం వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆధునిక వైద్య సేవలు

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం జిల్లా ఆస్పత్రిలో ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ ఆర్) నిధులతో అందించిన కొత్త వెంటిలేటర్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వెంటిలేటర్ల ప్రారంభం ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లు ఇవ్వడం పట్ల అభినందించారు. జిల్లాతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి వైద్య సేవలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారని, అత్యవసర వైద్య సేవలకు ఎంఆర్ఐ పరికరం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ... 2 నెలల కిందట వెంటిలేటర్లు ఇవ్వాలని ప్రతిపాదనలు ఇవ్వగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్‌ఆర్ నిధులతో వెంటిలేటర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవల్లో భాగస్వాములైనందుకు అభినందించారు. ఏదేని అత్యవసర సేవలకు వచ్చిన వ్యాధిగ్రస్థులు, ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించడానికి ఈ పరికరాలు ఉపయోగకరమని తెలిపారు. ఎంఆర్ఐ పరికరం అవసరం ఉందని, మంజూరుకు ప్రతిపాదనలు ఇస్తామని బోర్డు నుండి అనుమతి ఇవ్వాలని సూచించారు. అంతకుముందు ఐసియూ యూనిట్‌ను పరిశీలించి, చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్థులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హెచ్‌డిఎఫ్‌సి రీజినల్ హెడ్ వేంకటేశ చల్లవార్ మాట్లాడుతూ... 7 గ్రామాలలో పాఠశాలలకు డిజిటల్ తరగతులకు పరికరాలు ఇచ్చామని అన్నారు. 9 మరుగుదొడ్లు, మత్స్యకారులకు బోట్లు, లైఫ్ జాకెట్లు, నెట్లు, సోలార్ లైట్లు ఇచ్చామన్నారు. సంవత్సరం నుండ జిల్లాలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్‌ఆర్ నిధులు ఇస్తున్నామని, భవిష్యత్ లో మరిన్ని పరికరాలు ఇచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. 140 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్లు, రైతులకు 6 కోట్లు నిధులు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్, ఆస్పత్రి ఆర్ ఎం ఓ దివ్య, హెచ్డిఎఫ్ సి జోనల్ హెడ్ ఎం.కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్, బ్యాంకు మేనేజర్ భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ స్ఫూర్తితో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలు అర్హులైన పేదలకు అందించడంలో అధికారులంద రూ స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ సూ చించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖ ల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రతి ష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు జారీ ప్ర క్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాము లైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి, పనితీరును ప్రశంసించారు. సంక్షేమ కార్య క్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వా దమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశో క్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- మేడారం మినీ జాతరకు
- సమన్వయంతో కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

పెండింగ ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యలు 8 గృహ నిర్మాణ శాఖకు 7, పెన్షన్ 1, ఉపాధి కల్పనకు 2 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలు అభినందనియమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అన్నారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకు పాలకులమవుతాం

- రాబోయే మున్సిపల్,గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజల అభీష్టం మేరకు పాలకూలం అవుతామని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రాబోయే మున్సిపల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ జండా ఎగరవేయాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షతన భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిలర్‌కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపల్ పట్టణ ప్రజలు కౌన్సిలర్‌గా గెలిపించారు. వాటిల్లో ఉన్న సమస్యలను మాకు సాధ్యమైనంత మేరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు స్మశాన వాటికలకు వార్డులను అభివృద్ధి చేశామని, ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి, బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... క్కు గ్రామంగా క్కు గ్రామంగా భూపాలపల్లిని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశామని అన్నారు. ముఖ్యంగా మిషన్ ద్వారా భూపాలపల్లి నీటి కొరత న్ను తొలగించామని అన్నారు. కౌన్సిలర్లు అందరూ పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకున్నారని అన్నారు. శాశ్వతం కాదని పదవులు ఉన్నామని, లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, భూపాలపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్,మాజీ కౌన్సిలర్లు తాజా మాజీ కౌన్సిలర్సు ఆకుదారి మమత, ఎడ్ల మౌనిక, మున్సిపల్ ఫోర్ లీడర్ నూనె రాజు, బద్దిసమయ్య కవిత జుమ్మ లాల్, మంగళపల్లి తిరుపతి, ధార పూలమ్మ, ముంజంపల్లి మురళి, నాగుల శిరీష దేవేందర్ రెడ్డి, రవి, మేకల రజిత, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన ధరలతో కోడిగుడ్లు అందించ లేం

- మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ - ములుగు

కోడి గుడ్లకు ప్రభుత్వం రూ.5 చెల్లిస్తుంటే మార్కెట్లో రూ.7కు లభిస్తున్నదని, పెరిగిన ధరలతో కోడిగుడ్లు అందించ లేమని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం యూనియన్ కార్మికులు ధర్నా నిర్వహించి ఏఓ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను తల్లుల లాగా చూసుకునే వంట కార్మికులకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందన్నారు. కోడి గుడ్లు అందస్తుంటే రూ.3 నష్టం కనిపిస్తుంటే విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించకుండా వారానికి మూడు కోడిగుడ్లు అందించాలని ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. అతి తక్కువ మెనూ చార్జీలు ఇస్తూ నాణ్యమైన భోజనం అందించడం సాధ్యం అవుతుందా అని అన్నారు. సాకు చూపి వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా రూ.25 చెల్లించాలని, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులను తొలగించకుండా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పారితోషికం లేకుండా రాగి జావ అందించడం సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భ:గా ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల వేతనం వెంటనే చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈరోజు నుండి కోడిగుడ్లు నిలిపి వేస్తున్నామని అన్నారు. అధికా రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, బండి నర్సయ్య,అంజద్ పాష, ముత్యాల రాజు,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సామల రమ, గున్నాల రాజకుమారి, జనగాం శోభ, పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, భవాని, రాజేశ్వరి, కుమారి, శారధ, ఎల్లక్క,సరిత వసంత, సమ్మక్క, మణెమ్మ, స్వరూప,వనజ, లక్ష్మి మౌనిక, కొమురయ్య శ్రీనివాస్, రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ఈఓ మహేష్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులతో మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్ మహేష్‌ను సోమవారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శనిగల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడారి చిన మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.

గాంధీనగర్ యువకుడికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఉద్యోగం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు. సాయి సుజీత్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధిం7 చాడు. బీటెక్ సివిల్ చదివిన సాయి సుజిత్, అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్షలు, 2022లో పరీక్షలు రాయగా అందులో మంచి మార్కులతో పాస్ అయ్యాడు. దీంతో జేటీఓ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సాధించాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ ఎథిక్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కూతురు రమణ,స్వాతి కుమారుడు సాయి సుజిత్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు ఉపాధ్యా యులు, ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులు అభినందించారు.



సీపీఎస్ రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని కోరుతూ పీఆర్‌టీయూ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పోలు నాగరాజు, గడ్డం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిపిఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ భోజన విరామ సమయంలో మండల శాఖ నేతృత్వంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌లో చేరొద్దని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాతపెన్షన్ స్కీమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు క్రిష్టారెడ్డి, జిల్లా కార్యదర్శి కుమార స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎన్ రవీందర్, మండల కార్యదర్శి జి చంద్రయ్య ఎస్సి, ఎస్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొర్రె విజయ్ భాస్కర్, ఉపాధ్యాయులు సురేందర్,రాజు,రాము, రాజ్ కుమార్, సందీప్ పాల్గొన్నారు.

ఓపీఎస్ పునరుద్ధరించాలి

నవతెలంగాణ-వాజేడు

కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కోరుతూ పీఆర్టీయూ ఆధ్వర్యంలో వాజేడు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెచ్చే యూపి ఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కావాల్సిన ఓల్డ్ పెన్షన్ స్కిం పునరుద్దరించాలని, ఉద్యోగి తన పదవీ విరమణ అనంతరం పెన్షన్ తీసుకోని సంతోషంగా గడిపేలా ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా కార్యదర్శి కొకిల శ్రీరంగం, జిల్లా ఎన్నికల కన్వీనర్ కంచు ప్రభాకర్, మండల కార్యదర్శి దామోదర్, రాజేష్, సంతోష్, చంద్రశేఖర్, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ-రేగొండ

కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం రేగొండ మండల పీఆర్టీయూశాఖ ఆధ్వర్యంలో తాహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరొద్దని ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుస్స సధాకర్, కె మధుకర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. సతీష్, కె సాంభశివుడు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎండీ రంజాన్, ఉపాధ్యక్షులు జి రవీందర్, శివప్రసాద్, జి రమేశ్,మండల అసోసియేట్ అధ్య7క్షులు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీలత, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అశోక్ సూచనల తో సోమవారం మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. గోవిందరావుపేట, లక్ష్మీపురం, బాలాజీనగర్, మొద్దులగూడెం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా సోమవార అందజేశారు. మొత్తం 9మంది లబ్ధిదారులకు రూ.2లక్షల27వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్‌రావు, పెండెం శ్రీకాంత్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సారయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఎంఎల్‌హెచ్‌పీ కాంట్రాక్ట్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఎంఎల్‌హెచ్‌పీ 9 పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన మెరిట్, ఎంపికైన అభ్యర్థుల జాబితాలను జనగామ జిల్లా అధికారిక వెబ్సైట్ https://jangaon.telangana.gov.inలో జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నోటీస్‌బోర్డ్ నందు ఉంచినట్లు కలెక్టర్ సోమవారం తెలిపారు.. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో వ్యక్తిగతంగా ఈనెల 30న మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ కార్యాలయము నందు హాజరు కావాలని కోరారు.

చాగల్లు వాసికి ఇన్నోవేషన్ అవార్డు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన బూర్ల కళ్యాణ్ కు రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2025 అందించారు. ఈ అవార్డు పొందిన కళ్యాణ్ కు, నాయకులు అన్నెపు ఐలయ్య, కుటుంబసభ్యులు,బంధువులు స్నేహితులు, అభినందనలు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఉప తాసిల్దార్ కి వినతిపత్రాన్ని అందించడం జరిగింది. మాట్లాడుతూ సిపిఎస్ పెన్షన్ విధానానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అమలు పరచబోతున్న యుపిఎస్ పెన్షన్ విధానాన్ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయబోతున్న తరుణంలో సిపిఎస్ నుండి యుపిఎస్ పెన్షన్ విధానం కాకుండా నేరుగా పాతపెన్షన్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయు లందరికీ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ,యు ,రామారావు, రాష్ట్ర బాధ్యులు బి.పెద్దిరెడ్డి .మండల కార్యదర్శి భాస్కర్, జఫర్గడ్ ఉపాధ్యాయ బందం పాల్గొనినారు.

యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సందీప్

నవతెలంగాణ-జఫర్‌గడ్

యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గా చవనబోయిన సందీప్ ను నియమించినట్లు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా చవనబోయిన సందీప్ మాట్లాడుతు నా ఎన్నికకు సహకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, ఇల్లందుల విజయ్, అన్నెబోయిన బిక్షపతి , బానోతు రాజేష్ నాయక్, మంచాల ఎల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ ఐక్య సాధన సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొడకండ్ల

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం గౌడ ఐక్య సాధన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షులు తండా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగానామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాటి చెట్టు పై నుండి పడి చనిపోయినా ఇంకా మంజూరు కాని 10లక్షల రూపాలయల నిధులు విడుదల చేయాలని తాటి చెట్టుపై నుండి పడి వికలాంగులు అయినా వారికీ తక్షణ సహాయం రూ.25వేలు వెంటనే విడుదల చేయాలని ప్రతి గౌడ సొసైటికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి జిల్లాఉపాధ్యాక్షులు ఎల్లి కట్టే కిషన్ గౌడ్ గారు.వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లి కట్టే సోమన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం సతీష్ గౌడ్ గౌడ, నాయకులు ఉపలయ్య గౌడ్, నరిమేట శ్రీనివాస్ గౌడ్, వెంకన్న గౌడ్ ఎల్లికట్టే శ్రీను వాస్ గౌడ్, ఏనుతల సొసైటీ అధ్యక్షులు దేశగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ రద్దు చేయాలని వినతిపత్రం

నవతెలంగాణ-కొడకండ్ల

సీపిఎస్‌కి బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవశపెట్టిన యుపిఎస్ ని వ్యతిరేకిస్తు యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ భోజన విరామ సమయం లో స్థానిక తాసిల్దార్ చంద్రమోహన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్పిఆర్టియు మండల అధ్యక్షులు గడ్డం చంద్రమౌళి మండల ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసచారి రాష్ట్ర సెక్రటరీ గిరిగాని వేణు జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షులు పసునూరి ఉమేష్ గౌరవ ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

29న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-పాలకుర్తి

రైతు సంక్షేమం కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంపై రైతులకు ఈనెల 29న పాలకుర్తిలో నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ధరణి రద్దుచేసి భూ ప్రక్షాళన చేసేందుకు, రైతులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చట్టాన్ని అమలు చేస్తుందని తెలిపారు. భూభారతి చట్టం తో పాటు ఇతర భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు పాలకుర్తిలో గల బందావన్ గార్డెన్ లో 29న ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భూభారతి చైర్మన్ కోదండ రెడ్డి, భూభారతి రూపకర్త భూమి సునీల్ కుమార్ లు హాజరవుతున్నారని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నారగోని సోమన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అణువుల అంజీరావు, ఎడవల్లి దండయ్య, మార్కండేయ, గుగులోతు రాములు నాయక్, చిటూరి చంద్రయ్య, గుగ్గిళ్ళ ఎల్లన్న, పోలాస సోమయ్య, ఆరూరి సోమయ్య, ఆలకుంట్ల రాజు, అశోక్, జిట్టబోయిన వెంకన్న పాల్గొన్నారు.

రచయితకు సన్మానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షులు గాదె నరసింహులు ఆధ్వర్యంలో పిడిజి పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనగామరచయితల సంఘం గౌరవ అధ్యక్షు లు పెట్లోజు సోమేశ్వర చారిని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెర్రి వేణుగోపాల్‌రెడ్డి,ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, కా ముని శ్రీనివాస బాబు, ఎలికట్ట నరేందర్, దాసరి సుమన్, బాలకష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొడకండ్ల



రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి ఆదర్శమని పాలకుర్తి ఎమ్మెల్యే అ న్నారు. సోమవారం మండల కేం ద్రం లోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆమె ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి అని మానవులందరూ ఆయన అడుగుజా డల్లో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. అదే విధంగా ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా సత్వరమే పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎఓ రామారావునాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ పెరగాలి

- వచ్చే ప్రజావాణి నుండి అర్జీలకు ప్రత్యేక కౌంటర్లు
- గురుకులాల్లోని 60 వేల సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి, పర్యవేక్షించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ఆయన ప్రజావాణి అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు కొరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన, డేటా ఆన్లైన్ నమోదు, గ్రామ/వార్డు సభల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి, విజయవంతం చేసిన జిల్లా, మండల స్థాయి అధికారులందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే వచ్చే ప్రజావాణి నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా రేషన్‌కార్డుల ధృవీకరణ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ ఫిర్యాదులకు గృహనిర్మాణ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో జాబ్ కార్డు సమస్యల అర్జీల కోసం జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, అలాగే వివిధ విభాగాల పింఛన్ సమస్యలపై ప్రత్యేక రిజిస్టర్ ను నిర్వహించాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక జిల్లా వ్యవసాయ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని తెలిపారు.

మండల స్థాయిలోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఈ ప్రత్యేక కౌంటర్ ల ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గురుకులాల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాలకుగాను 60వేల సీట్లకు ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1 చివరి తేదీఅన్నారు. మీ – సేవా కేంద్రాల ద్వారా కులం, ఆదాయం, జనన ధ్రువపత్రాల కోసం విద్యార్థులు చేసుకున్న దరఖాస్తులను వెంటనే ఇవ్వాలని తహసీల్దార్ లు, ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాలను మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతులు, వారి ఆచరణాత్మక, వ్యవహారిక విద్య, తదితర అంశాలను తనిఖీ చేయాలని వెల్లడించారు. ఈ ప్రజావాణిలో జనగామ,ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాలిట రాక్షసుడు రేవంత్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి, రైతుల్ని ముంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల పాలిట రాక్షసుడై 410రోజుల పాలనలో 410మంది రైతుల ఆత్మహత్యకు కారకుడయ్యారని మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన మోసానికి నిరసనగా రైతులకు మద్దతుగా నియోజక వర్గ కేంద్రంలో సోమవారం దీక్షా కార్యక్రమం మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. రైతు భరోసాతో ఎకరాకు 15వేలు, రైతు కూలీకి 12వేలు, అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ గా రూ.500తో పాటుగా, గిట్టుబాటు ధర కల్పిస్తామని సాగునీరు అందిస్తామని, అన్ని రకాలుగా రైతుల్ని ఆదుకుంటామనే మాటలు విస్మరించారని అన్నారు. రైతులను ముంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని మండిపడ్డారు. రైతును రాజు చేయాలని కెసిఆర్ నాడు దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించారని అన్నారు. సంవత్సరం గడవకముందే లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి కేవలం ఢిల్లీ పార్టీకి కప్పం కట్టడానికి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నాడని ఎద్దేవా చేశారు. మార్చి 31 వరకు ప్రభుత్వ పథకాలు పొడగింపు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత పాలనలో రాష్ట్రంలోని 12,679 పంచాయతీల్లో ఏకకాలంలో రైతుబంధు పేరిట పదివేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని గుర్తు చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రజాసౌలభ్యమైన పరిపాలన కోసం వసతులు, సాగునీటి ప్రాజెక్టులతో బీడు భూముల్ని సైతం పసిడి పంటలచేత విరాజిల్ల చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పొగిడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మారపాక రవి, ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి, చేవెళ్లి సంపత్, ఇనుగాల నరసింహారెడ్డి, బంగ్లా శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చల్లా చందర్ రెడ్డి, గణేష్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్ కుమార్, ఆగారెడ్డి, మైబు పాషా, వేముల నర్సింగం, రాజ్ కుమార్, మహిళ నాయకులు మడ్లపల్లి సునీత, కవితారెడ్డి, నాగపురి పావని, మాతంగి దేవయ్య చిట్టి బాబు, యూత్ నాయకులు ప్రసాద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ, గండి సురేష్‌మాదిగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులు పాలాభిషేకం చేశారు. సోమవారం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి దక్కిన గౌరవమే కాదు ప్రజల కోసం పనిచేసే సబ్బండ వర్గాలకు దక్కిన గౌరవమని అన్నారు.నిస్వార్థంగా ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ గారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల యావత్తు మాదిగ జాతి అణగారిన వర్గాల ప్రజల తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, మండల కార్యదర్శి కనకరాజు మాదిగ రజాక సంఘం రాష్ట్ర నాయకులు ఏదునూరి వీరన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క దేవయ్య మాదిగ, ప్యాట రాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్యాట యాదగిరి కుంటి రామ చందర్, రాగల్ల ఎల్లేషం, సామాజిక కార్యకర్త చెన్నూరి మల్లేశం, కుంటి నరసయ్య, గట్ట గల స్వామి, యాదయ్య, బిక్షపతి, లింగాల ఘనపూర్ గ్రామ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

గీత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టేందుకు కృషి

నవతెలంగాణ-పాలకుర్తి



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంచి సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు నాలుగు పథకాలను ప్రారంభించారని తెలిపారు. భూమిలేని పేదల గురించి ఏనాడు ఏ ప్రభుత్వం ఆలోచించలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూమిలేని పేదలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు చర్యలు చేపట్టి, అర్హులైన పేదలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేసిందని తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందిస్తుంటే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ, గొడవలు సష్టిస్తున్నారని విమర్శించారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇందిరమ్మ అంటేనే పేదలకు ఆత్మీయత అని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. తొర్రూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పాలకుర్తిలో చిరు వ్యాపారుల సంక్షేమం కోసం షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మిస్తామన్నారు. పాలకుర్తి బస్టాండ్‌ను పునరుద్ధరించామని అన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథిగా మహేష్ కుమార్‌గౌడ్‌ను నియమించడం గీతా కార్మికులకు ఇచ్చే గౌరవానికి ఆదర్శమన్నారు. గీతా కార్మికులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గీతా కార్మికులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని తెలిపారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, కళ్లెం పరుశురాములు పాల్గొన్నారు.

అభ్యంతరకర ప్రకటనలు చేసిన ఆయుర్వేద మందుల కంపెనీ పై క్రిమినల్ కేసు నమోదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్





జనగామ పట్టణంలో సోమవారం సహాయ సంచాలకులు, ఔషద నియంత్రణ పరిపాలన, వరంగల్ కు చెందిన డాక్టర్ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో జనగామ ఔషద తనిఖీ అధికారి ఏలె బాలకష్ణ ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆయుర్వేద మందుల దుకాణంలో అభ్యంతరకర ప్రకటనలు ముద్రించిన గుజరాత్ కు చెందిన దన్వంతరి ఆయుర్వదిక్ డ్రగ్స్ కంపెనీ తయారు చేసిన ఆరీ సిరప్ ను డ్రగ్స్–మేజిక్ రెమెడీస్ చట్టం1954 సెక్షన్ 3 (డీ) ఎస్.నెం.22 ను ఉల్లంఘించినందుకు సీజ్ చేసి, సదరు కంపెనీ పై క్రిమినల్ కేసు రిజిస్టర్ చేసి జనగామ కోర్ట్ కు అప్పగించారు. సదరు ఆయుర్వేద మందు కిడ్నీ స్టోన్స్ కు వాడాలని సూచన ఉండటం, సొంత వైద్యంను ప్రోత్సహించే విధంగా ఉండటంతో ప్రజల ఆరోగ్యానికి హానికరమని చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు జనగామ డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకష్ణ తెలిపారు

బీఆర్ఎస్-కాంగ్రెస్ పరస్పర దాడులను ఖండించండి

సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్



నవతెలంగాణ-జనగామ

మండలంలోని ఎర్రగుంట తండా గ్రామంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొ మ్మూరి ప్రతాప్‌రెడ్డి వర్గాల మధ్య జరిగిన దాడులను ప్రజలు ప్రజా స్వామి కవాదులు తీవ్రంగా ఖండించాలని సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సిపిఎం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బో డ నరేందర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందు వరుసలో ఉండవలసిందిగా, టిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు క్షేత్రస్థాయిలో అమలు జరిగేందుకు కృషి చేయ వలసింది పోయి ఇరువర్గాలు ఒకరినొకరు పోట్లాడుకోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి సంఘటనలను ప్రజాస్వామ్యం లో ప్రజలు హర్షించరు అని విమ ర్శించారు. ఈ ఘర్షణలో జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని సిపిఎం తీవ్రంగ ఖం డిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో జరిగిన ఈ సంఘటన లో గాయ పడిన జర్నలిస్టుకి ప్రభుత్వం ఆదుకొని మెరుగైన వైద్యం అందించి, ఆదుకోవాలన్నారు.శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు లాఠచార్జిచేయడం ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పోత్కనూరి ఉపేందర్, సాంబ రాజు, దుర్గ ప్రసాద్,రామవత్ మిత్యానాయక్,బండిరాజులశ్రీరాములు, తాండ్ర ఆనందం, పొత్కనూరి కనకచరీ, బెజరబోయిన మల్లేష్, దండు శ్రీ ను, మధోజు రామసౌక్యం, ఏదు రాములు పాల్గొన్నారు.

వైద్య సేవలపై ఆరా తీసిన కేంద్ర వైద్య బందం

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వైద్య సేవలను వైద్య సిబ్బంది చేస్తున్న కషిని కేంద్ర వైద్య బందం సభ్యులు జయరాం, కార్తీక్ పరిశీలించారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గూడూరు సబ్ సెంటర్ పరిధిలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ త పాటు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సేవల పట్ల ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ సుధీర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, వైద్యాధికారు లు ఉషారాణి, అనిల్, సూపర్వైజర్లు ఇంద్రాణి, విజయ, ఏఎన్ఎం చంద్రకళ, శోభారాణి లతోపాటు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాజారామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం హనుమండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి లతో కలిసి రాజా రామ్మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు రాజా రామ్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ స్పందించాలి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎస్ హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని నిర్మించడంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు పుత్కనూరి ఉపేందర్ డిమాండ్ చేశారు. అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ బాణాపురం హైవే రింగ్ రోడ్డు వద్దసిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు సోమవారం 4వ రోజు కు చేరుకున్నాయి. ఈ దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్ ప్రారంభించారు. ఈ దీక్షలో బోట్ల ఎలేంద్ర, తాండ్ర సునీత, గుంటి పెళ్లి సబిత, శ్యామల నరసయ్య, వసంత, నీలిమ పద్మ, కుమారి, మమత, ఉపేంద్ర తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ బోనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజల పట్ల స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ, గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది అన్నారు. విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల విజ్ఞప్తి గుర్తించుకొని ప్ర జల బాధల పైన జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి అని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షతో ప్రభు త్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్, ధరావత్ మహేందర్ పాల్గొన్నారు.



ఓపీఎస్‌ను వెంటనే అమలు చేయాలి

● పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) వద్దు, పాత పెన్షన్ పథకాన్ని (ఓపీఎస్) వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ ఈనెల 24న జారీ చేసిన యూనిఫైడ్ పెన్షన్ విధానం(యూపీఎస్) నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్న యూపీఎస్‌కు సంబంధించిన గెజిట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిందని పేర్కొన్నారు. దీని ద్వారా ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ వసూలు చేసి పెన్షన్ అమలు చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మరోసారి ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ సామాజిక భద్రత ఆలోచించకుండా కేవలం షేర్ మార్కెట్ ద్వారానే ఉద్యోగి భవితవ్యాన్ని నిర్ణయించే విధంగా ఉన్నా ఈయూపీఎస్ విధానం సరికాదన్నారు. తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా, రాష్ట్ర, జిల్లా బాధ్యులు అంజయ్య, శ్రీధర్, నరేందర్‌రెడ్డి, నరసింహారావు, సింహాద్రి, విద్యాసాగర్, సోమన్న, ఉమాదేవి, విజయలలిత, కన్నా శ్రీనివాస్ రావు, రవి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న ఆధ్వర్యంలో టీయూసీఐ సోమవారం మరిపెడ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించారు. అనంతరం వార్డ్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాములు, భిక్షం, నాగేశ్వరరావు, రవి, శ్రీనివాస్, శివాజీ, ఫుల్ సింగ్, హౌసింగ్ అమర్‌సింగ్, మహేందర్, నర్సయ్య, బాలు, సుందర్, నీలమ్మ ఉపేంద్ర, నాగమణి, ప్రమీల, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు పక్కా గృహాలు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, కేసీఆర్ పాలనలో పేదవానికి ఇల్లు దక్కని పరిస్థితి ఉండేదని, నియంత పాలనకొనసాగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ రంగారెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలం ఎర్జర్ల గ్రామంలో నూకల రంగారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అనంతరం 60 మందికి పైగా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు పథకాలను నిరుపేదలకు నిజమైన అర్హులకు లబ్ది చేకూరుతాయన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరువదని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి, మధుసూదన్, ఉపాధ్యక్షుడు అర్వపల్లి భిక్షం, మాజీ సర్పంచ్ అనూష వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ మల్లెపాగు విజయ్‌కుమార్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి.. ప్రమాదాలను నివారించాలి



నవతెలంగాణ-గార్ల:

వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణ పురవీధులలో పోలీసులు హెల్మెట్‌లు ధరించి ద్విచక్ర వాహనాలు, ఆటో లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ కారు నడిపే వారు ఖచ్చితంగా సీటు బెల్ట్‌లు ధరించాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్లు చూడ వద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వాహనదారులు ఆయా వాహనాలకు సంబంధించిన రిజిష్టర్ పత్రాలను, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్యామ్, జయరాజ్, సుధాకర్, రాంనర్సయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థిని వర్షిత ఎంపిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థిని తూళ్ళ వర్షిత రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ ప్రణయ్ తెలిపారు. ఈనెల 31 నుండి 2వ తేదీ వరకు మెదక్‌లోని తూప్రాన్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.రుపారాణి విద్యార్థినిని అభినందించారు. విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రణయ్‌ని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పొగ మంచు డ్రైవింగ్‌లో జాగ్రత్త

మోటార్‌వేహికల్ ఇన్స్‌పెక్టర్ సాయిచరణ్



నవతెలంగాణ-మహబూబాబాద్

వాహనాలు నడిపేటప్పుడు పొగ మంచులో జాగ్రత్త వహించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని తొర్రూర్ బస్ స్టాండ్ మహబూబాబాద్ వద్ద లైట్ గూడ్స్ వెహికల్స్ డ్రైవర్స్‌కి రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సాయి చరణ్ మాట్లాడారు. డిఫెన్సివ్ డ్రైవింగ్, పొగ మంచులో డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓవర్‌లోడ్ వలన జరిగే ప్రమాదాలు, వాహనాలకు ఉండవలసిన పాత్రలు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం చేయాలన్నారు , రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో లైట్ మోటార్ యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగం కుదేల్.. !





● అనుమతులు లేక కొన్ని..
● రాళ్ల క్వారీలు లేక మరికొన్ని క్రషర్స్ క్లోజ్
● మహబూబాబాద్ జిల్లాలో పదికి పైగా మిల్లుల మూత
● మూసివేత దిశగా పరిశ్రమలు..
● ఉపాధి కోల్పోతున్న కార్మికులు

నవతెలంగాణ మహబూబాబాద్

"సహజ వనరులు లేకపోవడం.. ప్రభుత్వ అనుమతులు రాకపోవడం... ఉత్పత్తి వ్యయం పెరగడం... మార్కెట్‌లో వినియోగం తగ్గడం.. ప్రభుత్వ రంగంలో పనులకు బిల్లు రాకపోవడం... తదితర కారణాలతో పారిశ్రామిక రంగం రోజురోజుకు కుదేలవుతోంది. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా స్టోన్ క్రషర్స్ మిల్లులు మూతపడుతున్నాయి. గత దశాబ్ద కాలంలో పాలకుల విచ్చలవిడితనం మూలంగా సహజ వనరులను దోచేశారు. అక్రమంగా రాళ్ల, బొల్లు గుల్ల చేశారు. అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లతో గుట్టలను కొల్లగొట్టారు. ఫలితంగా మహబూబాబాద్ జిల్లాలో కంకర క్వారీలకు కొరత ఏర్పడింది. కంకర మిల్లులకు రాళ్ల దొరకని పరిస్థితి నెలకొంది. పట్టణం విస్తరించడంతో పట్టణ సమీపంలో ఉన్న కంకర మిల్లుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. కంకర మిల్లుల నిబంధనలు కఠిన తరం చేయడంతో కొత్త అనుమతులు రాని పరిస్థితి. పాత మిల్లులకు రెన్యువల్ కావడం లేదు. ఫలితంగా మహబూబాబాద్ జిల్లాలో 10కి పైగా క్రషర్ మిల్లులు, కంకర మిల్లులు మూతపడ్డాయి. దీంతో వందలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. భవన నిర్మాణ వ్యయం, సీసీ రోడ్లు వేయడం కష్టతరం అవుతుంది. సుదూర ప్రాంతాల నుంచి తీసుకురావడం వల్ల వ్యయం పెరిగి, ప్రజలపై అధిక భారం పడుతోంది. గత రెండుమూడేండ్ల కాలంలో మహబూబాబాద్ పట్టణ సమీపంలోని 6కంకర మిల్లులు మూతపడ్డాయి. మహబూబాబాద్ పట్టణంలో బీసీసీ స్టోన్ క్రషర్స్, ఆర్తి స్టోన్ క్రషర్స్, శ్రీనివాస స్టోన్ క్రషర్స్, మణికంఠ స్టోన్ క్రషర్స్, వీరభద్ర స్టోన్ క్రషర్స్, వినీల స్టోన్ క్రషర్స్ మూతపడ్డాయి. అలాగే కొరివి మండలం బలపాల సమీపంలో ఒకటి, మరిపెడ మండల కేంద్రం శివారులో ఒకటి దంతాలపల్లి శివారులో ఒకటి, తొర్రూరు మండలం శివారులో ఒకటి, గూడూరు మండలం పొనుగోడు శివారులో ఒకటి స్టోన్ క్రషర్స్ మూతపడ్డాయి. మహబూబాబాద్ పట్టణంలోని స్టోన్ క్రషర్స్‌కు క్వారీలు లేక, రాళ్ల దొరకక మూతపడగా ఇతర క్వారీలకు ప్రభుత్వం అనుమతులు రాక మూసి వేసినట్లు సమాచారం.

● అభివృద్ధి ప్రాజెక్టులకు కంకర కొరత

ప్రధానంగా మహబూబాబాద్ పట్టణంలోని ఆరు కంకర మిల్లులు, జిల్లాలోని మరో 5 కంకర మిల్లుల ద్వారా జిల్లాలోని గృహాలు అపార్ట్మెంట్లు, సీసీ రోడ్లు, కల్వర్టులు, సాగునీటి కాలువలు, డివైడర్లు, నేషనల్ హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు రైల్వే ప్రాజెక్టులు, గోదాములు, చెక్ డ్యాములు, ప్రభుత్వ భవనాలు, వంతెనలు, తారు రోడ్ల నిర్మాణానికి కంకర సరఫరా చేసేవారు. 10కి పైగా కంకర మిల్లులు మూతపడంతో ఆయా ప్రాజెక్టులకు కంకర కొరత ఏర్పడుతోంది. సుదూర ప్రాంతాల నుంచి ఇతర జిల్లా నుంచి కంకర తీసుకురావడం మూలంగా రవాణా వ్యయం పెరిగిపోతుంది. ఆ ప్రభావం అభివ ద్ధి ప్రాజెక్టుపై పడి జాప్యం అవుతుంది. జిల్లాలో రూ.600 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే, మరో రూ.వెయ్యి కోట్లతో మూడో రైల్వే ట్రాక్ పనులు కొనసాగుతుండగా తొర్రూర్-బయ్యారం హైవే-930పి పనులకు టెండర్ చేయాల్సి ఉంది. అలాగే నిర్మాణ వ్యయం పెరగడం, కంకర దొరక్కపోవడం బిల్లులు రాకపోవడం మూలంగా మెడికల్ కాలేజీ నిర్మాణం, ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులు ఆగిపోయాయి. పెరిగిన నిర్మాణ వ్యయం, కంకర కొరత మూలంగా కొత్త అభివద్ధి పనులకు టెండర్ వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అయితే కంకర మిల్లుల మూతపడడంతో వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. కంకర మిల్లులో పనిచేసే ఆపరేటర్లు రాళ్ల తీసే కార్మికులు ప్రోక్ లైనర్లు ట్రాక్టర్లు టిప్పర్లు కంప్రెసర్ మిషన్లు జాకీ మిషన్లు నడిపే కార్మికులు పరమతు చేసే మెకానికులు యజమానులు ఉపాధి కోల్పోతున్నారు. గతంలో కంకర మిల్లు క్వారీల్లో పనిచేయడానికి ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి వందల మంది కార్మికులు వచ్చేవారు ఒక్కొక్క క్వారీలో 50 నుంచి 100 మంది పని చేసేవారు. నిర్మాణ వ్యయం పెరగడంతో మునిసిపాలిటీలో బిల్లులు రాక కొత్త అభివద్ధి పనులకు టెండర్లు వేసేనాధుడు కరువయ్యాడు.

● పెరిగిన కంకర ధరలు

మహబూబాబాద్ పట్టణంలోని 5కంకర మిల్లులో మూతపడడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న కంకర మిల్లుల నిర్వాహకులు ధరలు పెంచేశారు. 20ఎంఎం కంకరను రూ.3200, 40ఎంఎం కంకరను రూ.2200, కంకర డస్టును రూ.3200కు, 12ఎంఎం కంకరను రూ.2200కు విక్రయిస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారితో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం (165) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ మధుసూదనారాజు, డీసీవో వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, సీపీవో సుబ్బారావు, ఎడీ సర్వే ల్యాండ్ అధికారి నరసింహామూర్తి, డీపీవో హరిప్రసాద్, గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఎల్‌డీఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాగుతున్న సోషల్ ఆడిట్ గ్రామసభలు..

● ఉపాధీకూలీలు లేక వెలవెల బోతున్న వైనం





నవతెలంగాణ-మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామ సభలు మొక్కుబడిగా సాగుతున్నాయి. 2023 ఏప్రిల్ నుండి 2024 వరకు జరిగిన ఉపాధి పనులను తనిఖీ నిర్వహించారు. అనంతరం సోమవారం మండలంలోని మూలమర్రి తండా, డీఎస్‌ఆర్ జండాల్‌తండా, కోట్యతండా, అజ్మీరతండా, పాము బండతండా, గిరిపురం, ఎలమంచిలి తండా, నేతవాత్ తండా, పురుషోత్తమాయగూడెం, ఉల్లె పల్లి, అమ తండా, గాలివారి గూడెం, తదితర గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈసభలు 10 గంటలకు నిర్వహించడంతో ఉపాధి కూలీలు అప్పటికే 9 గంటలకే బయటి పనులకు వెళు తున్నారని జనం లేని సమయంలో సభలతో ఉప యోగమేముందని పలు గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు అధికారులను, సోషల్ ఆడిట్ సిబ్బందిని నిలదీస్తున్నారు. దీంతో ఉపాధి కూలీలు లేక సభలు వెలవెల పోయాయని, చేసిన పనులకు సక్రమంగా డబ్బులు రావడంలేదని అజ్మీర తండా లో కూలీలు ఆరోపించారు. గిరిపురంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఉపాధి పనుల ద్వారానే బిల్లులు చెల్లిస్తుండగా అతని అకౌంట్లలో డబ్బులు పడకపోవడంతో అతను గ్రామసభలో అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పాముబండ తండాలో జరిగిన సభకు ఎస్‌ఆర్‌పీ చెన్నకేశవులు హాజరై మాట్లాడారు. గ్రామ సభ మీద ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల కేంద్రంలో31న జరిగే మండల స్థాయి సామాజిక సభలో అభ్యంతరాలు తెలుపవచ్చన్నారు. గిరిపురంలో జరిగిన సభలో ఆగ్రామ స్పెషల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గొప్ప పథకమని దీనిని దుర్వినియోగం చేయకుండా పనులేని సమయంలో ఉపాధి పనుల ద్వారా లబ్ధి పొందాలని అక్కడికి వచ్చిన గ్రామ ప్రజలకు ఆమె సూచించారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శులు రామోజీ, అజయ్, సుమలత, లావణ్య, ప్రణయ్, కృష్ణ, గడ్డం సతీష్ రెడ్డి, మధుకర్, సరిత, ఎర్ర రవి, ప్రణీత రెడ్డి, డీఆర్పీలు, ఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు

● నోటీసులు జారీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శ్రీసత్య సాయి హాస్పిటల్, నిఖ్మ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పటళ్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శ్రీసత్య సాయి హాస్పిటల్ లో వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విధంగా ప్రదర్శించ లేనందులకు, అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా వుండడం మూలంగా ఆసుపత్రి యజమాన్యం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోటీసులు జారీ చేశారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా ధరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికెట్లు, ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ల పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బందికి సంబందించిన సర్టిఫికట్‌లను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్‌కు సంభంధించిన పరికరాలను అమర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిఖ్మా హెల్త్ కేర్ ఆసుపత్రి లో రికార్డుల నిర్వహణ సరిగా లేనందున నోటిస్ లు జారీ చేశారు. ఈతనిఖీలలో వైద్యాధికారి వెంట ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





గంగమ్మ గుడి పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం..

● దాత గునికంటి కమలాకర్‌కు అభినందనలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్న గూడూరు మండల కేంద్రంలోని వర్షాకాలంలో వరద భీభత్సానికి గంగమ్మ దేవాలయం వరద తాకిడికి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. కాగా దేవాలయం పునర్మాణానికి మండల కేంద్రానికి చెందిన యాదవ కులస్తులు సోమవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్‌ను కలువగా తక్షణమే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఆధ్వర్యంలో రూ.లక్ష నగదును యాదవ కులస్తులకు అందించారు. ఈ సందర్భంగా యాదవ కుల పెద్దలు స్పందిస్తూ ఇంత పెద్ద మొత్తంలో డబ్బు సహాయం చేసిన కమలాకర్ కు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆశీస్సులతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిరంతరం ప్రక్రియ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని నగేష్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామచంద్రు, ఉద్యమకారుడు చిత్తశుద్ధి సోమన్న, చైర్మన్ వెంకన్న, బొల్లు వెంకన్న, చిత్తారి వెంకన్న, ఎలమంద, కొమ్ము కృష్ణ, బొల్లు యాకన్న పాపయ్య రాకేష్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-మరిపెడ

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు వరంలాంటివని, నిరుపేదలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూగులోతు పాప అన్నారు. సోమవారం మరిపెడ మండలం బోటియ తండా గ్రామపంచాయతీలో నలుగురికి చెక్కులు పంపిణీ చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ కృషితో చెక్కులు అందినట్లు పాప తెలిపారు. ఈచెక్కుల పంపిణీలో లబ్ధిదారులు ధరావత్ రోజా వెంకటేష్, గూగులోతు సుశీల భీముడు, నిర్మల రవి, బోడ బుజ్జి కీర్యులు ఉన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరామ్ సోతుబుజ్జి, వెంకటేష్, మోహన్, శ్రీను, హరిజ, గబ్బర్ సింగ్, హరి, సాయి, ప్రవీణ, రవళి, సురేష్, తదితరులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు రవి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్నలు డిమాండ్ చేశారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తొర్రూర్ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించి కమిషనర్ శాంతకుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి, నాయకులు కుమార్, ఉప్పలయ్య, చంద్రమ్మ, శివ, నరసింహ, సోమయ్య, శేఖర్, మురళి, రాములమ్మ, నరసమ్మ యాకమ్మ, సోమక్క తదితరులు పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ సీడీఎంఎతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఇద్దరు దొంగల అరెస్ట్..

రిమాండ్‌కు తరలింపు

సీఐ రవి కుమార్

నవతెలంగాణ-బయ్యారం:

మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసిన ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపడం జరిగిందని గార్ల-బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.రవి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చొక్లతండా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తి పాటలకు ఉపయోగించేటటువంటి ఆంప్లిఫైరు ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని, దీని విలువ సుమారు రూ.15 వేల వరకు ఉంటుందని ఈనెల 20న చొక్లతండా గ్రామానికి చెందిన అంగోతు రమేష్ ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు బయ్యారం ఎస్సై కె.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగించగా సోమవారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్‌లో గల రామాలయం గుడి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం పై ఒక ఆంప్లిఫైరు తీసుకొని వస్తుండగా వాళ్ళని ఆపి విచారించగా వారు చొక్లతండ గ్రామంలో దొంగతనం చేసిన ఆంప్లిఫైరును బయ్యారంలో ఎవరికైనా అమ్మి డబ్బులు సంపాదించాలనుకున్నారు. మండలంలోని జగ్గితండా గ్రామానికి చెందిన అజ్మీర వీరన్న, బాలాజీపేటకు చెందిన ధరావత్ ప్రవీణ్‌లను అదుపులో తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. ఈవిచారణలో వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారని, అలాగే అజ్మీర వీరన్న అను వ్యక్తి గతంలో ఉప్పలపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 75 ఇంచుల టీవీని కూడా తానే దొంగతనం చేసి హైదరాబాద్‌లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి ఆ డబ్బులు జల్సాలు చేశానని నేరం ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. వారి ఇద్దరి వద్ద నుండి ఒక ఆంప్లిఫైరు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకొని ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం ఎస్సై కె.తిరుపతి, సిబ్బంది మోహన్, వెంకటేశ్వర్లు, బాబులను ఆయన అభినందించినట్లు తెలిపారు.



సందరెల్లి పురాతన ఆలయాన్ని సందర్శన

నవతెలంగాణ-మల్హర్‌రావు

కళయజ్ఞ పేరుతో హైదరాబాద్ టార్చ్ పునర్జీవ సంస్థ ఆధ్వర్యంలో 50 మంది చిత్ర కళాకారులు రెండు రోజుల యాత్రలో భాగంగా భూపాలపల్లి, పెద్దపల్లి రెండు జిల్లాల సరిహద్దు మానేరు పరివాహక ప్రాంతంలో ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి పురాతన ఆలయాన్ని ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు సందర్శించారు. అంతరించి పోతున్న ఆలయాల కళలను తమ చిత్రకళ ద్వారా ప్రపంచానికి తెలియజేయడంలో భాగంగా ఇక్కడ సందర్శించినట్లు తెలిపారు.వారికి భోజన సదుపాయాలను తాడిచెర్ల గ్రామానికి చెందిన చిత్రకళ బ్రహ్మ శేషాద్రి డైరెక్టర్ ఈ రమేష్‌కుమార్, వి సత్యగ్యుడు వసతులు ఏర్పాటు చేశారు. ఇందుకు చిత్రకారులు అతన్ని ఘనంగా సన్మానించారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలో కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంకు బదులుగా ప్రవేశపెట్టిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని కోరుతూ సోమవారం టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మికి పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండల అధ్యక్షులు ఎండీ హకీమ్, ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మియాపురం జగన్నాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య జిల్లా ఉపాధ్యక్షులు కలాల ముత్యంరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు వరికోలు ఉమాదేవి, మండల కార్యదర్శి పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూపీఎస్ అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవా

టిఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ

నవతెలంగాణ- ములుగు

యూపీఎస్ అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ సోమవారం ప్రకటనలో కోరారు. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి అమల్లోకి యూపీఎస్ విధానం తీసుకు రానున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. దేశవ్యాప్తంగా యూపీఎస్ నిరసనల్లో భాగంగా నేడు ములుగు జిల్లాలో నిరసన కార్యక్రమాలు భోజన విరామ సమయంలో చేపట్టాలని కోరారు.

3 రోజుల ఉచిత యోగా శిక్షణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో నేడు, 29, 30న శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల ఉచిత యోగ, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని హనుమాన్ టెంపుల్ సమీపంలోని గుమ్మడి రవీందర్ గృహంలో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి 7:30గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాలు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 సొసైటీ అనుబంధ శాఖలలో ఒక్కటైనా సొసైటీ గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో సోమవారం కాళేశ్వరం జోనల్ పరిధిలో చదువు-ఆనందించు-అభివృద్ధి చెందు ప్రోగ్రాంలో భాగంగా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు ఈ విలువైన పుస్తకాన్ని అధ్యయనం చేసిన 15 రోజుల తర్వాత ఆల్ సొసైటీ గ్రంథాలయశాఖ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు గంధం రాజేందర్, ప్రధాన కార్యదర్శి చకినాల మహేందర్, మహాముత్తరం మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, ప్రైజ్‌మనీ అందించటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిస్వార్థ సామాజిక సేవా కార్యకర్తలు లింగమల్ల జ్యోతి శంకరయ్య, రైతు విభాగం జోనల్ అధ్యక్షులు లింగమల్ల వెంకటస్వామి, లింగమల్ల పోచయ్య, గంధం లచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,



ఆడిచర్ల శ్రీనివాసుకు సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జనవరి 13 14 15 తేదీలలో కలకత్త అసోసియేషన్ కోల్ ఇండియా కల్చరల్ మీట్‌లో కూచుపూడి నృత్యంలో అడిచెర్ల శ్రీనివాస్‌కు గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను జనవరి 26న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆడిచర్ల శ్రీనివాస్‌ను సింగరేణి సిఎండి బలరాంనాయక్ ఘనంగా సన్మానించారు. కోల్ ఇండియా స్థాయిలో శాస్త్రీయ నృత్యంలో బంగారు పతకం సాధించడం గర్వకారణం అని సీఎండీ అన్నారు. సింగరేణి ఖ్యాతిని కోల్ ఇండియా స్థాయిలో నిలబెట్టడం సంతోషకరం అన్నారు. భవిష్యత్ లో ఎన్నో విజయాలు సాధించాలని, సింగరేణి సంస్థ వెన్ను దన్నుగా ఉంటుదని అన్నారు. ఏరియా జనరల్ మానేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, అడిచెర్ల శ్రీనివాస్‌ను అభినందించారు.

విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం రవాణాశాఖ పోలిస్ శాఖ, గ్రీన్‌ఉడ్ పాఠశాల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటుచేసి సమావేశంలో ముఖ్య అతిథులుగా కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని హాజరై మాట్లాడారు. విద్యార్థులు రోడ్డు భద్రత పాటించి తల్లిదండ్రులకు పరిచయమున్న వ్యక్తులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు ఎస్సై కే ప్రవీణ్‌కుమార్, ట్రెయినీ ఎస్సై అమూల్య, పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రవాణా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ - ములుగు



హైదరాబాదులోని నందినగర్ లో మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తన రాజకీయ గురువు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మర్యాదపూర్వకంగా కలిసారు. కేటీఆర్ మాట్లాడుతూ జంపన్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గుండారపు రాజు గంగపుత్ర, బాధవత్ రాజ్ కుమార్, విక్రమ్‌యాదవ్, అన్నారపు నాగార్జున, ములుగు రాజన్న, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ భారం కాదు.. భరోసా !

ద్విచక్రవాహనదారులకు ఎంతో మేలు

తప్పనిసరి ధరించాలంటున్న పోలీసులు

రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కాకుండా నివారించే అవకాశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది అక్కడికక్కడే మృతి చెందిన, గాయాలైన ఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్ర మాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండ దని పోలీసులు, రవాణాశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో వాహనదారు లు హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారు. బైక్ పై వెళ్లే సమ యంలో హెల్మెట్లు ధరించని వారికే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు న్యూరోసర్జన్లు చెబుతున్నారు. మండలం లో 85శాతం మంది ద్విచక్రవాహనాదారులు హెల్మెట్ ధ రించడం లేదని సమాచారం. రోడ్డు ప్రమాదంలో 60 నుంచి 70 శాతం వరకు హెల్మెట్ లేకే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. హెల్మెట్ వాడకంపై అపోహలు, మెడ నొప్పి, వెన్ను నొప్పి వస్తుందని, జుట్టు రాలిపోతుం దని, చెవులకు ఇబ్బంది అవుతుందనే అపోహలున్నా యి. ఈ అపోహలన్నీ వదిలి పెట్టాలని నిపుణులు చెబు తున్నారు.

హెల్మెట్ ఎక్కువ సేపు ధరించడంతో జుట్టుపై చమ టలు రావడం, జుట్టు చెదిరిపోవడం, దురుదపెట్టడం, చుండ్రురావడం జరుగుతుంది. హెల్మెట్ క్లీన్ చేసుకుని.. తలకు కాటన్ రుమాల్ కట్టుకుంటే ఎలాంటి సమస్య ఉండదు. వాహనాదారుడు తన తలకు సరిపోయే హెల్మె ట్‌ను వాడాల్సి ఉంటుంది. చిన్న హెల్మెట్ తీసుకుంటే తల నొప్పి వచ్చే అవకాశాలు ఉంటుంది. చాలా సేపు బైక్స్ నడ పడంతో గుంటలు, బ్రేకర్స్ వచ్చినప్పుడు వాహనాన్ని నెమ్మ దిగా నడిపిస్తే మెడనొప్పి రాకుండా ఉంటుంది. బైక్ పై ఒ కవైపు వంగి కూర్చోవడంతోపాటు, హ్యాండిల్ వంకరగా ఉండడంతో వెన్ను, మెడ నొప్పులు వస్తాయి.

తలకు గాయాలైతే నాడీవ్యవస్థ దెబ్బతింటుంది

బైక్ పైనుంచి పడినవారికి ఎక్కువగా తలకు గాయాలు అవుతున్నాయి. దీంతో కొందరు మ త్యువాత పడగా కొందరు కోమాలకు వెళ్లిన ఘటనలు ఉన్నాయి. మనిషి శరీరంలో ఏ ప్రాంతంలో గాయాలు అయిన చికిత్స చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ తలకు బలమైన గాయం అయితే నాడీ వ్యవస్థ వ్యవస్థ దెబ్బతింటుంది. ఇందుకోసం తలను రక్షించుకోవడానికి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి.

- డాక్టర్ ఠాకూర్ విక్రాంత్‌సింగ్, న్యూరో ఫిజీషియన్

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

సీపీఐ నేత క్యాతరాజు సతీష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అభివృద్ధిపై మాజీ కౌన్సిలర్ శ్వేత పత్రం విడుదల చేయాలని సీపీఐ 25 వార్డు ఇన్‌చార్జి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో సీపీఐ బీఫామ్ మీద గెలిచి అభివృద్ధి పేరిట అధికార పార్టీలోకి మారిన 25వ వార్డు మాజీ కౌన్సిలర్ సజ్జనపు స్వామి ఏం అభివృద్ధి చేశారని, దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్ లో వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాత రాజు సతీష్ మాట్లాడుతూ.. సీపీఐ బీఫామ్ మీద గెలిచి సంవత్సరం కాకముందే నాటి అధికార పార్టీ బీఆర్ఎస్ లోకి పోయి ఏం అభివృద్ధి చేయలేదని అన్నారు. కాలనీ సమస్యలు పట్టించు కోకుండా ఐదేండ్లు గడిపారన్నారు. వార్డులో నీరు, అంతర్గత రోడ్ల సమస్య, సెల్ టవర్‌ను తొలగిం చడం, ప్రజల సమస్యలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ ఐదేండ్లలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు ఇప్పించారో, నీటి సమస్య తీర్చడానికి ఎన్ని బోర్లు వేయిం చారో కాలనీ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎవరైనా సమస్య చెప్పుకుందా మంటే అందుబాటులో లేని పరిస్థితి ఉందన్నారు. సీపీఐ బి పామ్ మీద గెలిచి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ లోకి వెళ్లి, తర్వాత రమణారెడ్డి ఓడి పోయిన తర్వాత మళ్లీ అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి వెళ్లినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు సీపీఐ సహాయ కార్యదర్శులు గోసెల తిరుపతి, యా కూబ్ పాషా, వెంకటేశ్వర్లు, శివ, పాష, బిల్ సింగ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ రాజుకు హమాలీల సన్మానం

నవతెలంగాణ-చిట్యాల



పౌరసరఫరాల సంస్థలో విధులు నిర్వహిస్తున్న చిట్యాల సివిల్ సప్లై గోదాం ఇన్చార్జి గంగాధర్ రాజు ఉత్తమ సేవలకు ఉత్తమ ఉద్యోగిగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సమక్షంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందారు., ఈసందర్భంగా చిట్యాల సివిల్ సప్లై గోదాం హమాలీలు ఘనంగా సన్మానించారు. హమాలీ అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్ మాట్లాడుతూ పౌర సరఫరా సంస్థలో విధులు నిర్వహిస్తూ హమాలీల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ అవార్డు పొందడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కట్కూరి కుమార్,శిలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, దాసరపు స జన్ కుమార్, మొలుగురి ఐలయ్య, బండారి మధుకర్ పాల్గొన్నారు.

కేటీపీపీ మాదిగ ఉద్యోగుల హర్షం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కేటీపీపీ మాదిగ ఉద్యోగులు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. గత 30 సంవత్సరాలుగా సామాజిక మానవీయత ఉద్యమాలతో కోట్లాదిమంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలని సాధించారన్నారు. పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన శుభ సందర్భంగా కేటీపీపీ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె అంజయ్య, డివిజనల్ ఇంజినీర్ ఎన్ భాస్కర్, సీనియర్ కెమిస్ట్ యం తిరుపతి, కె నాగయ్య, కార్మికులు కొడెపాక రత్నాకర్, చిలువేరు మల్లయ్య, బొమ్మకంటి రాజేందర్, దామోదర్, కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పట్ల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కేంద్ర అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వరించడం మాదిగలకు గర్వకారణమని ఎమ్మార్పిఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మార్పిఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికై మండలంలోని మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పిఎస్ వర్కింగ్ గద్దల మహేష్, ఉపాధ్యక్షుడు చీపెల్లి చిన్నికదారి విక్రం, రామిళ్ల కిరణ్, కోటపర్తి శ్రీనివాస్, కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, రామిళ్ల రాజు,సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య, పొట్ట రమేష్, బాపు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ హర్షం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోళ్లి బాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగకు ఈ అవార్డు ఎప్పుడో ఇవ్వాల్సిందని అన్నారు. ప్రజా ఉద్యమాలు ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛను రైతుల కోసం ధర్నాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడు అని గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, తిక్క సంపత్, సోన్నాయిల వెంకటేష్, కుక్కముడి లింగయ్య, కొంపెల్లి సాంబయ్య, సామర్ల సంపత్. పెండ్యాల తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధి కుదురుపల్లి, ఎడపల్లి, మెట్‌పల్లి, బీరసాగర్ పరిధిలో నేడు 11కేవీ లైను మరమ్మత్తుల దృష్ట్యా మధ్యాహ్నం 2:30 గంటల నుండి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మహదేవపూర్ ఏఈ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నాణ్యమైన విద్యనందించాలి: ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం 2025 సంవత్సరం డైరీ, క్యాలెండర్ ను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ,అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల పనితీరుపైన ఆధారపడి ఉంటుందని అన్నారు. బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన, విలువలతో కూడిన నైపుణ్యత కలిగిన విద్యను అందిస్తూ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన విషయంలో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివ ృద్ధి చేస్తుందనిఅన్నారు. విద్య వైద్యం ప్రధాన ఎజెండాగా తీసుకొని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో మెరుగుపరచాలని సంకల్పించిందని అన్నారు. దానికి పాఠశాల లీడర్లు గా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు ఏ దేవా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బాబు,ఆర్థిక కార్యదర్శి రఘుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు అన్నపూర?,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్ర శేఖర్, సీఎంవో రమేష్ బాబు, మండల విద్యాధికారులు ప్రభాకర్, ఉప్పలయ్య, జీసీడీఓ శైలజ, డీపీఓ శ్రీనివాస్, పలువురు ప్రధానోపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను మోసగించిన మహిళపై కేసు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం మందులోనిపల్లి గ్రామంలో ఈనెల 26న మిర్చి రైతులకు నకిలీ మందులు అంటగట్టిన మహిళపై కేసు నమోదైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం...నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన క్రాప్ కేర్ అనే కంపెనీ సేల్స్ పర్సన్ బొంగు శ్రీలత అరుణమే నీమ్ ఆయిల్ బయో ప్రోడక్ట్ అని మిర్చి పంటకు ఈ మందు వాడితే బాగా పనిచేస్తాయని చెప్పి మోసం చేసి నకిలీ మందులు అమ్మడానికి ప్రయత్నించింది. విషయం తెలుసుకున్న టేకుమట్ల అగ్రికల్చర్ ఆఫీసర్ మెరుగు కళ్యాణి ఫిర్యాదు మేరకు సదరు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రైతులను మోసం చేసి వారికి నష్టం వాటిల్లే విధంగా చేస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి : పీఆర్టీయూ, టీఆర్టీఎఫ్

నవతెలంగాణ- ములుగు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్ విధానాన్ని రాష్ట్రంలోని ఉద్యోగులకు వర్తింప చేయకూడదని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ, టీఆర్టీఎఫ్ నాయకులు కోరారు. సోమవారం ములుగు జిల్లాశాఖ ఆధ్వర్యంలో ములుగు తహసిల్దార్ విజయభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. పీఆర్టియు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి, టీఆర్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్, పీఆర్టియు మండల అధ్యక్షులు సానికొమ్ము ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రమీల, మల్లయ్య, క్రియాశీల సభ్యులు ఎండీ జాఫర్ అలీ, స్వరూప, సంధ్య,లవనిక, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

నవతెలంగాణ-టేకుమట్ల

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఎలాంటి న్యాయం చేయడం లేదని భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు అన్నారు. సోమవారం టేకుమట్ల మండలంలోని ప్రెస్ క్లబ్‌లో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల అభివృద్ధిని విస్మరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సార్వత్రిక ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అమలు పరచడంలో విఫలమైందన్నారు. గత బీఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో అవినీతి పాలనైందని అన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి మండల నాయకులు చిట్యాల విజయ్ కుమార్ కన్నూరి సదయ్య బూత్ అధ్యక్షులు సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బండారుపల్లి గ్రామంలో క్రైస్తవ మత ప్రచారం

అడ్డుకున్న బీజేపీ జిల్లా నాయకులు

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో క్రైస్తవులు మత ప్రచారం చేస్తున్నారని బండారుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు భారతీయ జనతా పార్టీ ములుగు కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సరికొండ బలరాం, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు మండల అధ్యక్షులు రాయించ నాగరాజు బండారుపల్లి గ్రామానికి వెళ్తుండగా బీజేపీ కార్యకర్తలకు కూడా క్రైస్తవ మతస్తులు ప్రచార కరపత్రాలు, ఏసుక్రీస్తు బొమ్మతో కూడిన క్యాలెండర్ ఇచ్చేందుకు యత్నించారు. జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మత ప్రచారం చేయకూడదని ఇది రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. క్రైస్తవులు పెడచెవిన పెట్టి మత ప్రచారం చేస్తుండగా వాగ్దానానికి దిగారు. అదే గ్రామానికి చెందిన గందర్ల కిషన్, చెంచు స్వాములు ఇద్దరు క్రైస్తవ మతానికి చెందిన సభ్యులను తీసుకొని గ్రామంలో ఉన్న ప్రజలకు క్రైస్తవ మత ప్రచారాన్ని ఇంటింటికి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడున్న కరపత్రాలు, క్యాలెండర్లను చింపి బండారుపల్లి ఊరు మధ్యలో రోడ్డుపై దగ్ధం చేశారు. అన్య మతస్థ ప్రచారకులు గ్రామాలలో తిరగకుండా హిందువులు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి గ్రామస్తులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



అవగాహన కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి : డీఎంహెచ్ఓ గోపాలరావు

నవతెలంగాణ- ములుగు

కుష్టు స్పర్శ కార్యక్రమంను గ్రామాలలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వైద్యశాల సిబ్బంది పనిచేయాలని డీఎంహెచ్ఓ ఎస్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటుచేసిన 'కుష్టు- స్పర్శ్ అవగాహన' శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2027 నాటికి కుష్టు రహిత సమాజాన్ని సాధించాలని తెలిపారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి కుష్టు పై ఐఈసి మెటీరియల్స్ బ్యానర్స్ పాంప్లెట్స్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా లెప్రసీ నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గ్రామాల వారిగా ప్రణాళికలను తయారుచేసి గ్రామ సభలను నిర్వహించాలన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శనలో అనుమానితుల లెప్రసీ కేసులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి వ్యాధి నిర్ధారణ చేయించాలన్నారు. సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, డెమో సంపత్, పీహెచ్‌సీల లెప్రసీ నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు రైతుల వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్

రుణమాఫీ జాబితాలో పేర్లు వచ్చి రుణమాఫీ కాలేదని అంటున్న బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు చంద్రుపల్లి, నాగపెల్లి గ్రామాల రైతులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చంద్రుపల్లి, నాగపెల్లి రైతులు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజాపాలన గ్రామ సభలో రుణమాఫీ జాబితా తెలియచేసారని, అందులో తమ పేర్లు ఉన్నాయని, కాళేశ్వరం యూనియన్ బ్యాంకు వారిని సంప్రదించామని అన్నారు. కానీ బ్యాంక్ అధికారులు రుణ మాఫీ కాలేదని అంటున్నారని వాపోయారు.



'హనుమాన్ గుడి తొలగిస్తే ప్రజలు ఊరుకోరు'

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు ప్రాంతంలో ప్రజలకు అభయమిస్తున్న అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని తొలగిస్తే ప్రజలు ఊరుకోరని స్థానిక పెద్దలు గండెపల్లి సత్యం, ఇర్సవడ్ల వెంకన్న, మల్లారెడ్డి, ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, అలువాలశ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని భక్తాంజనేయస్వామి ఆలయం జాతీయ రహదారి వెడల్పుకు అడ్డుగా ఉందని గుడి, హనుమాన్ విగ్రహం తొలగించాలని నేషనల్ హైవే డీఈఈ కుమార స్వామి తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్తులంత కలిసి రోడ్డు వెడల్పును మరో మార్గం ద్వారా విస్తరణ చేసుకోవాలన్నారు. గుడిని తొలగించడం సాధ్యం కాదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, దీనిపై పునరాలోచన చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రత లేని పెన్షన్ విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దు చేస పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు మండల అధ్యక్షుడు బైకాని వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ తో కలిసి డిమాండ్లకు కూడిన వినతి పత్రాన్ని తహసిలర్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ భద్రత లేని పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు చేస్తున్న తరుణంలో కంటి తడపు చర్యగా కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే ఏకీకత పెన్షన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా పాత పెన్షన్ విధానం అమలుపై దష్టి పెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు, జిల్లా బాధ్యులు కుసుమ ఏకంబరం,సీనియర్ సభ్యులు ఓరుగంటి రమేష్ , కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలు విద్యా బోధనలో ఉండాలి

నవతెలంగాణ-జనగామ



భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ మన సంస్కతి సాంప్రదాయాలు బోధించే విద్యా విధానం లేకపోవడం విచారకరమని ఇప్పటికైనా ఆ లోటును భర్తీ చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలని శ్రీశ్రీశ్రీ త్రీ దండి చిన్న జీయర్ స్వామి అన్నారు. జనగామ బానాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన 'ఆచార్య వరివస్య' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమ నిర్వాహకులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, యాదాద్రి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కు మార కృష్ణమాచార్య సిద్ధాంతి తండ్రి గోవిందాచార్య, పంచాంగ గణితం నేర్పిన గురువు త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి స్మత్యర్థం ఆచార్య వరివస్య ఏర్పాటు చేసి పలువురు ఆచార్యు లను సన్మానించిన ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుకలో యాదాద్రి దేవస్థానం ప్రధానార్చకులు గౌరీబట్ల సత్యనారాయణ శాస్త్రి, శ్రీనివాసాచార్య, సిద్దిపేట సిద్ధాంతి గౌరిబట్ల సుబ్రహ్మణ్య శర్మ, ఓరుగంటి మనోహరాశర్మ సిద్ధాంతి, యోగేశ్వర సిద్ధాంతి, అమరవాది లక్ష్మణాచార్యులు, మరింగంటి రాఘవాచార్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణముల ఎంపిక శిబిరం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఆలింకో, హైదరాబాద్ సహకారంతో సహాయ ఉపకారణముల ఎంపిక శిబిరాలు ఫిబ్రవరి 4 తేదీ నుండి 6 తేదీ వరకు సహాయ ఉపకారణముల కొరకు ఎంపిక శిబిరంను నిర్వహిస్తున్నట్లు, దివ్యాంగుల, వయోవద్ధులు వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఫ్లోరెన్స్ సోమవారం తెలిపారు. 4న రైతు వేదిక, స్టేషన్ ఘనపూర్ లో స్టేషన్ ఘనపూర్, జఫర్గఢ్, చిల్పూర్, రఘునాథ పల్లి మండలాలు దివ్యంగులు, వయోవద్ధులు మాత్రమే అర్హులు.

5న రైతు వేదిక, ముత్తారం గ్రామం పాలకుర్తి మండలంలో నందు పాలకుర్తి, దేవరుప్పుల, కొండకండ్ల మండలాల దివ్యంగులు, వయోవద్ధులు మాత్రమే అర్హులు, 6న రూమ్ నెంబర్ 6, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, సూర్యాపేట రోడ్డు జనగామ జిల్లా నందు జనగాం రూరల్, జనగాం మున్సిపాలిటీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యంగులు, వయోవృద్ధులు మాత్రమే అర్హులని సదరం సర్టిఫికెట్ 40శాతం, ఆదాయ ధ్రువీకరణ పత్రము/రేషన్ కార్డు, ఆధార్ కార్డు, యూడీఐడీ కార్డు , రెండు పాస్‌పోర్టు సైట్ ఫోటోలతో ఈ ఎంపిక, నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు హాజరుకావాలని కోరారు.

కళాకారులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా లో లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ లైన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జనగామ కవులు కళాకారులను సోమవారం ఘనంగా సన్మానించారు. సంజీవరెడ్డి , కన్నా పరశురాములు , భాష్యం రఘు , బజాజ్ , ప్రమోద్ చేత సన్మానం పొందిన సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ దళిత రత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య ,కోత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి ,గాయకులు జనగామ శంకర్‌లను ఘనంగా సన్మానించారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

2004 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త పెన్షన్ విధానానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి యూపిఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చింది మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత పెన్షన్ ఓపీఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దారు ఫణి కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్య్రక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు ఆర్.అనిల్ ప్రధాన కార్యదర్శి ఈ.సంతోష్‌కుమార్,తుమ్మ సారయ్య , మండల కార్యదర్శి నరేంద్ర చారి , బాల రాజు , వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి ,జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని బావుపేట కాంప్లెక్స్ సీఆర్పీ మర్రి రవికుమార్ కోరారు. కాంప్లెక్స్ పరిధిలోని వీరనారాయణపూర్‌లో సోమవారం హెచ్ ఎం సురేషకుమార్ సీఆర్పీ మర్రి రవికుమార్‌తో కలిసిసర్వే నిర్వహించారు. .

దొంగ ఓట్ల పల్లా ఖబర్దార్ : కాంగ్రెస్ నాయకుల హెచ్చరికలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి అడుగునా అడ్డుపడుతూ ప్రజా కంతకునిగా మారిన స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తన విధానాలను, పద్ధతిని మార్చుకొని జాగ్రత్తగా వ్యవహరించాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డు తగిలితే జనగామ నుండి తరిమి కొడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. సోమవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్ తదితరులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించే క్రమంలో జనగామ మండలం ఎర్రగుంట తండాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమాన్ని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి రసాభాసగా చేశారని ఆరోపించారు తన అనుచరులతో అకస్మాత్తుగా వచ్చి గొడవ సృష్టించారన్నారు ఒక ఎమ్మెల్యేగా ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక దాని అడ్డుకోవడం సిగ్గుచేటని, ఇలాగే ప్రవర్తిస్తే నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా తిరగకుండా ప్రజలే నిన్ను అడ్డుకుంటారని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గ అభివద్ధికి ఎంతో కషి చేస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమం పూర్తి అయిన తర్వాతనే ఎర్రగుంట తండా గ్రామానికి వచ్చి లబ్ధిదారులతో మాట్లాడి గ్రామ అభివద్ధికి నిధులు తెస్తానని హామీ ఇచ్చిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అభివద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్య్రక్రమంలో దూడల సిద్ధయ్య గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గణిపాక మహేందర్, గుండా శ్రీధర్ రెడ్డి, మెరుగు బాలరాజు, సాదం జంపన్న, మాజీ ఎంపీటీసీ జగదీష్ ,నామాల శ్రీనివాస్, కట్ట కష్ణ బిక్షపతి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన ప్రకాష్ బాల్నే సత్యనారాయణ తుపాకుల రాములు జనార్ధన్ చామకూర చిరంజీవి ,బంగి భాస్కర్, యాదగిరి, నిమ్మల కొమురయ్య, బనుక ప్రభాకర్, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,కడారు ప్రవీణ్, గడ్డం నరసయ్య, విజయ్, వెంకన్న, మిద్దపాక స్టాలిన్, అజమ్,నరేందర్ రెడ్డి సంజీవరెడ్డి భూష పర్వతాలు, ముజ్జూ , ఉల్లెంగులా శ్రీను,గుగులోతు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

47వ సారి రక్తదానం చేసిన అమ్మ అశోక్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ సోమవారం 47వ సారి రక్తదానం చేశారు. పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో చంద్రయ్య అనే పేషంట్కు రక్తం అవసరం ఉందని అశోక్ వైద్యు లు ఫోన్ చేయగా వెంటనే స్పందించిన అశోక్ పరకాలలోని ప్రభుత్వ ఆసు పత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరకాల ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ బాలకష్ణ, సిబ్బంది అశోక్ను అభినందించి సర్టిఫికెట్ను అందజేశారు.

స్నేహితురాలికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఎండీ అబేద గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని నిమ్స్ హాస్పటల్లో చికి త్స పొందగా విషయం తెలుసుకున్న అబేదతో 2003-24లో పదవ తరగతి చదువుకున్న చిన్న నాటి స్నేహితులు ఉపాధ్యాయులు సోమవారం అబేదను పరామర్శించారు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.18500లు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రశాంత్ కర్ణాకర్ రాజు పుశేష్ నాగేశ్వరరావు సుమన్ ఉన్నారు.

క్విజ్ పోటీల్లో శ్రీమాన్‌కు తృతీయ బహుమతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శ్రీమాన్ జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో తతీయ బహుమతి గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ రేవంతి సోమవారం తెలిపారు. హనుమకొండలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమాన్ ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు అభినందించారు.

కొండం రాజయ్య యాదవ్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కమిషనర్ రేట్ లో కమ్యూనికెషన్ విభాగం లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని భీమారంకు చెందిన కొండం రాజయ్య యాదవ్‌కు అరుదైన గౌరవం దక్కింది.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబ రిచినందుకు గానూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ కలెక్టర్ సత్యశారదా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సం దర్భంగా ఆయనను రాజకీయ, కుల సంఘ నాయకులు అభినందించారు.

గుడ్లతో దాడిచేసిన వ్యక్తికి 14రోజుల రిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తిలో ప్రభుత్వం ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి విచ్చేసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీదికి అదే గ్రామానికి చెందిన బొమ్మంటి ప్రశాంత్ కోడిగుడ్లు విసరగా అతడిపై సిఐ రంజిత్ రావు కేసు నమోదు చేశారు. సోమవారం ప్రశాంత్‌ను పరకాల కోర్టులో హాజరుపరచగా అతని మెజిస్ట్రేట్ లింగం శాలిని 14రోజుల రిమాండ్ విధించినట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడితే సహించేది లేదని చట్టం పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటాయని ఎస్సై హెచ్చరించారు.

మడికొండ డంపింగ్ యార్డు మా ప్రాణాలకు ముప్పు

నవతెలంగాణ-సుబేదారి

మడికొండ డంపింగ్ యార్డు నుండి మమ్ములను, మా ప్రాణాలను కాపా డండి అని మడికొండ గ్రామం చుట్టు ప్రక్కల గ్రామస్తులు కోరారు. మడికొండ గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని కలెక్టర్ పి. ప్రావీణ్య కు అందజేశారు. డంపింగ్ యార్డుని దూర ప్రాంతాలకు తరలించి, మమ్ములను మా ప్రాణాలను, భవిష్యత్ తరాలను కాపాడగలని మడికొండ గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని కలెక్టర్ పి. ప్రావీణ్య కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ ఎర్ర గట్టు స్వామి, బొల్లి కొండ రాజు, వినోద్ కుమార్ వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

ఎన్ఐటీలో వారం రోజుల శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్‌లోని మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంపవరింగ్ ఎక్సలెన్స్ కాంప్రహెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ నాన్ అకాడెమిక్ స్టాఫ్ అనే వారం రోజుల రెసిడెన్షియల్ షార్ట్ టర్మ్ ప్రోగ్రామ్‌ను 27 నుండి 31 జనవరి 2025 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమన్ని సోమవారం సాయంత్రం 5:30 గంటలకు బోస్ హాల్, సెమినార్ హాల్స్ కాంప్లెక్స్, ఎన్ఐటీ వరంగల్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ , డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ పి. ప్రావీణ్య, హాజరు కాగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ఎంఎంటిటిసి యూజీసీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు మొత్తం వారం రోజులు ఇంటరాక్టివ్ సెషన్స్ హ్యాండ్స్ ఆన్ యాక్టివిటీస్‌లో పాల్గొంటూ తమ వ్యక్తిగత , వత్తిపరమైన ఎదుగుదలలో భాగస్వామ్యులవుతారు అన్నారు.

అంబరాన్నంటిన జన్మదిన సంబరాలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

కొండాపురంలో మహా అన్నదానం.. హెల్త్ క్యాంప్ ఏర్పాటు

రాయపర్తి పోలీస్‌స్టేషన్‌కు రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-రాయపర్తి



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి భర్త, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి తనయుడు రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబరాన్నంటేలా నిర్వహించారు. జన్మదిన వేడుకకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా రాగా కార్యకర్తలు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రజల రక్షణ కోసం కట్టుదిట్టమైన నిఘా ఉండడానికి సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష విరాళాన్ని ఎస్సై శ్రావణ్ కుమార్‌కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త తమ కుటుంబ సభ్యులతో సమానమని ఝాన్సీ రెడ్డి తెలిపారు. తదుపరి కొండాపురం గ్రామంలో జన్మదిన వేడుక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదారపు అశోక్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రాజేందర్ రెడ్డి స్వయంగా గ్రామస్తులకు పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఈఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎనగందుల మురళి, నర్సిరెడ్డి, భూక్య సమ్మయ్య, యాదవరెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, ఎండీ.అఫ్రోజ్ ఖాన్, మచ్చ రమేష్, మచ్చ నీలయ్య, కోతి వీరన్న, భగవాన్, ఎండీ. ఉస్మాన్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంఘాల సభ్యులే వ్యాపారవేత్తలు..

సోలార్ నిర్మాణానికి 16 ఎకరాలు

డైరీ ఫామ్ 11 ఎకరాలు

అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి స్థల పరిశీలన

నవతెలంగాణ-గీసుగొండ



మహిళా సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఏర్పాటు చేసి వినియోగిస్తామన్నారు. ఒక మెగా వాడికి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మొత్తం గీసుకొండలో 16 ఎకరాల భూమిని స్థలపరిశీలన చేశామని అన్నారు, డైరీ ఫామ్ కోసం 11 ఎకరాలు కేటాయించామని తెలిపారు . సోలార్ ప్లాంట్ ఏర్పాటులో సభ్యులు డిపాజిట్ నామినల్ మొత్తం చెల్లించాలని, మొత్తం బ్యాంకుల ద్వారా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సంగెంలో మిని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు. పార్కుల్లో మహిళకు శిక్షణ ఇచ్చి ఉత్పత్తులను మహిళతో చేపించి రాష్ట్ర , దేశ స్థాయిలో ఎగుమతులు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి మండలం నుంచి 30 మందికి శిక్షణ ఇచ్చి వారికి సెంటర్లు అప్పగించడం జరుగుతుందని, అదేవిధంగా మునుముందు గ్రామాల్లో కూడా ఏర్పాటు చెయ్యడానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మిర్చి సాగుపై.. సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మిర్చి పంట సాగు పద్ధతులపై రైతులకు అవ గాహన కల్పించుటకు పాటల రూపంలో రూపొందించిన సీడీని ఆదివారం ఖిలా వరంగల్ లోని కుష్‌మహల్ గణతంత్ర దినోత్సవం వేడుకల వేదిక వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. డీసీపీ రవీందర్, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, డీపీఆర్‌వో అయ్యూబ్ అలీ, అడిషనల్ పీఆర్‌వో ప్రేమలత, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సంగీత, లక్ష్మి, తెలంగాణ సాంస్కృతిక సారథి బంద నాయకులు నెల్లుట్ల సుమన్, జూపాక శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మున్సిపాలిటికి పాలకమండలి గడువు జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున వారి పదవీ కాలం తీరడంతో సోమవారం 27వ తేదీన పాలక మండలి నియామకం లేకపోవడంతో ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ బొకే అందించి స్వాగతించారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలి

నవతెలంగాణ-నెక్కొండ



విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో శాస్త్ర సాంకేతిక రంగం పై పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు దృష్టి సారించి ఆరంగంలో నిష్ణాతులు కావాలని నెక్కొండ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మమతా అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి బస్సు యాత్రలో భాగంగా నెక్కొండ బాలికల గురుకుల పాఠశాలకు చేరిన ఫాలోవర్స్ బస్సు ప్రదర్శన లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సు యాత్ర సీఈవో మధులాష్ బాబు సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు బస్సు యాత్ర నిర్వాహకులు రాజమాణిక్యం, ధర్మలకు పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాన్ ఆలయ పూజారి మృతి

నాయకుల నివాళి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ-2కి చెందిన హనుమాన్ ఆలయ పూజారి మాడిశెట్టి లక్ష్మీనారాయణ (60) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. లక్ష్మీనారాయణకు నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్ ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడు వరంగల్ భాషా, కాంగ్రెస్ నాయకులు పస్తం శంకర్, పులిచేరు రామకృష్ణ, సౌరం చిన్ని, కడెం కుమార్, మచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, సుభాష్, అభిలాష్, సుధాకర్, సత్యం, దస్రు, రవి, సారంగపాణి, తదితరులు ఉన్నారు.

నర్సయ్య మృతి వ్యాపార లోకానికి తీరని లోటు

దుగ్యాల హరీష్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకమని, రేవూరి నర్సయ్య మృతి వ్యాపార రంగానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు తనయుడు, యువనేత దుగ్యాల హరీష్‌రావు అన్నారు. మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారి రేవూరి నర్సయ్య దశదినకర్మ సందర్భంగా పట్టణంలోని రేవూరి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో ఆయన చిత్రపటానికి దుగ్యాల హరీష్ రావు నివాళులర్పించారు. నర్సయ్య కుమారులను పరామర్శించి ఓదార్చారు..ఈకార్యక్రమంలో తొర్రూరు కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేశం, దుగ్యాల అభిమానుడు మిట్టకోల లక్ష్మణ్, నరేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రేవూరి వెంకన్న, చిదిరాల నవీన్, నరేష్, మధు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం వస్తే మళ్లీ ఆదరించాలి..

మున్సిపల్ వీడ్కోలు సభలో

చైర్ పర్సన్ గూగులోతు సింధూర రవి

నవతెలంగాణ -మరిపెడ



నిధుల కొరతతో మున్సిపాలిటీని అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని, మళ్లీ ఏమైనా అవకాశం వస్తే మున్సిపాలిటీలో ప్రజలకు సేవచేయటానికి ఆదరించాలని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్ అభిప్రాయపడ్డారు. మున్సిపాలిటీ ఐదు సంవత్సరాల పాలన ముగింపు సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయ ఆవరణంలో ఆత్మీయ వీడ్కోలు సభ మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యాలయం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు చైర్మన్ సింధూరను, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించి మెమోటోలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మరిపెడ పట్టణంలో రాజకీయ ఉద్దండులు ఉన్నా నాకు అవకాశం కల్పించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన అందరికీ రుణపడి ఉంటానని, నా ద్వారా ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనస్ఫూర్తిగా మన్నించాలని మున్సిపాలిటీ ప్రజలను ఆమె కోరారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఎం శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గుర్రాల రాములు, హెల్త్ ఇన్స్‌పెక్టర్ వీరన్న, అధికారులు రాధిక, ఏకలవ్య, అనిల్ కుమార్, అన్సారి, మంగలాల్, ప్రభాకర్, వెంకటరమణ, ఎస్‌కే.పాషా, జోత్స్న, జానయ్య, బిల్లు కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులతో పాటు పలువురు రాజకీయ నాయకులు, పట్టణ వ్యాపారస్తులు, ఇతర ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు మెమోలు జారీ

సంఘటనలపై విచారణ చేపట్టిన డీసీహెచ్‌ఎస్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న వైద్యులు డాక్టర్ నవత, డాక్టర్ సునీతలకు మెమోలు జారీ చేసినట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ భూక్య వెంకట్ రాములు తెలిపారు. శనివారం విధుల్లో ఉన్న డాక్టర్, విధుల్లో ఉన్న ఏఎన్ఎం చేయి చేసుకున్న సంఘటనపై, ఆదివారం విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌ల పై పేపర్‌లో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారులు సోమవారం రెండు సంఘటనలపై విచారణలో భాగంగా వైద్యులతో, సిబ్బందితో వేరువేరుగా మాట్లాడి విచారణ చేపట్టారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డీసీహెచ్‌ఎస్ హెచ్చరించారు. ఈవిచారణ కార్యక్రమంలో జిల్లా వైద్య విధాన పరిషత్ ఏవో స్వామి కుమార్, సీనియర్ అసిస్టెంట్ కిషోర్‌లు స్పందించారు


29న విద్యుత్ నోడల్ అధికారుల పర్యటన

నవతెలంగాణ-మహబూబాబాద్

రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి నోడల్ స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈనెల 29నవేసవి కాలానికి సంబంధించి విద్యుత్ కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశాన్ని మహబూబాబాద్ సర్కిల్ నోడల్ అధికారి ఆర్.శ్రీధర్, డీఈ క్వాలిటీ కంట్రోల్ చేపడతారని విద్యుత్ శాఖ ఎస్సీ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్రమంలో రానున్న వేసవిలో మెరుగైన విద్యుత్ అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి , విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 జిల్లాల పరిధిలో నియమించిన నోడల్ అధికారులు తమ పరిధిలోని అన్ని జిల్లాలను ఈ నెల 29నుంచి పర్యవేక్షించున్నారని తెలిపారు. ఈసమావేశంలో ప్రతి జిల్లా నోడల్ అధికారి తన పరిధిలోని ట్రాన్స్‌కోఅధికారి, సర్కిల్ ఎస్ఈ సమక్షంలో సర్కిల్ పరిధిలోని సంబంధిత సర్కిల్ అధికారులతో సర్కిల్ కార్యాలయంలో సమీక్షా నిర్వహించనున్నారు. ఈసమావేశంలో పురోగతిలో ఉన్న పనులు, ఇంకను చేపట్టవలసిన పనులపై సమీక్షా నిర్వహించి మార్గ నిర్దేశనం చేయనున్నారన్నారు.

న్యూడెమోక్రసీలో చేరికలు

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని మద్దివంచ పంచాయతీ లోని కొత్తతండాకు చెందిన సీపీఐ మాజీ వార్డు సభ్యురాలు ధారావత్ ప్రమీలా, వివిధ పార్టీలకు చెందిన పది కుటుంబాలు ఆదివారం రాత్రి న్యూడెమోక్రసీ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య జెండా లను కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై పోరాటాలు చేయడానికి ప్రజలు ఎర్రజెండా పార్టీ లోకి రావడం శుభపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుసిని బాబురావు, గౌని భద్రయ్య, గౌని మల్లేశం, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

పీఆర్‌టీయూ వినతి

నవతెలంగాణ-గూడూరు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు శ్వేతకు పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ గూడూరుమండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తొగరు కమలాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మనుగొండ రమేష్, నీలం రమేష్, మండల మహిళా అసోసియేట్ అధ్యక్షులు సీహెచ్.అనిత, మంచోజ్ మనోహర్, సీనియర్ ఉపాధ్యాయులు మాటేటి శ్రీధర్, యాప వెంకటయ్య, ఆనంద్, కోటేశ్వర్, కొలువుల రాము, వెంకటేశ్వర్లు, శ్రీలత, సునీత, ఉమారాణి, గోడిశాల చంద్రమౌళి, వి.రాజు, ఎస్.రఘు, రాజశేఖర్, కన్న వెంకటేశ్వర్లు, ఎం.హరి తదితరులు పాల్గొన్నారు

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసిన ఘటన సోమవారం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సీహెచ్.రఘుపతి అందించిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు అశోక్‌నగర్ సమీపంలోని చెక్ డ్యాం సమీపంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పేకాట స్థావరానికి పోలీసులు చేరుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. వారి వద్దనున్న రూ.23570 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి గ్రామంలో యువకులకు ప్రోత్సాహకరంగా ఉండేందుకుగాను గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా గెలుపొందిన విజేతలకు తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు మట్టపల్లి ప్రవీణ్‌రావు స్మారకర్థం తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మట్టపల్లి లావణ్య సహకారంతో ప్రథమ బహుమతి రూ.3016 నగదు పారితోషికం అందించి నట్లు సోమవారం తెలిపారు. గౌరారపు శ్రీకాంత్, నాతి విక్రమ్, రజినీకాంత్‌ల పర్యవేక్షణ లో కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించినట్లు వివరించారు.

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీలో చేరికలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



ఆధునిక సరికొత్త రివిజనిజాన్ని ఓడించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తెలిపారు. సోమవారం మండలంలోని మాటేడు గ్రామంలో న్యూ డెమోక్రసీ వైకే వర్గానికి చెందిన పలువురు న్యూ డెమోక్రసీ (పెద్ద చంద్రన్న) పార్టీలో చేరారు. నాయకులు లింగాల లింగాచారి, వల్లపు శ్రీకాంత్ నాయకత్వంలో పలువురు నాయకులు పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యదర్శి అశోక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ. చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట పంథాను కొనసాగించేందుకు పెద్ద చంద్రన్న వర్గానికి చెందిన న్యూ డెమోక్రసీ పార్టీని ఆదరించాలన్నారు. వైకే వర్గానికి చెందిన న్యూ డెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాన్ని వదిలి డివిజనిస్టు పంథాలో పయనిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీల అమలుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో న్యూ డెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి అలకుంట్ల సాయిలు, నాయకులు గోపన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, జాటోతు భిక్షపతి, రాజా బుర్ర వెంకట స్వాములు, చిన్నబోయిన యాకయ్య పరుశరాములు, గిరిశెట్టి వెంకన్న, సూర సోమయ్య, వల్లపు చిన్న సాయిలు, పిల్లలమర్రి శ్రీను, వల్లపు రామ్మూర్తి, మహంకాళి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి (కెఎస్ఆర్) విమర్శించారు. సోమవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షుడు గోనే మహేష్ మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అంటూ సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఆరు గ్యారెంటీలు-66 మోసాలతో ప్రజలను వంచిస్తుందన్నారు. ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కొద్ది కాలంలోనే కుప్పకూలి పోవడం ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శులు దేవరకొండ విష్ణు, కొండ యాకన్న, మైనారిటీ మోర్చా, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎండీ.బషీర్, గుండా సురేష్, కంఠాయపాలెం గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు మార్క సందీప్, బండి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కాలేజీ కన్వీనర్ నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, గంధం రాజు జక్కుల సందీప్, వీరాచారి,రాము తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలో ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది దాతల సహకారంతో 30 రోజులపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కారయక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, గైర్హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యను డ్రాపౌట్స్‌ను తగ్గించడం, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యా ప్రమాణాలను పెంపొందించి ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయడం. ఈ కార్యక్రమంలో సహకారాన్ని అందించిన దాతలు హరికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు, వి.కృష్ణ ప్రసాద్, వి.రమేష్‌బాబు, ఓ.చంద్రప్రకాష్, కె.వీరన్న, సంతోష్ కుమార్, కొమ్మాలు, బాలకృష్ణ, సాంబరాజు, రామచందర్, సంతోష్‌కుమార్, సధాకర్, కార్యాలయ సిబ్బంది వేణు, నరేష్ కుమార్, వాహబ్, లీల, నరేష్ కుమార్, అలివేలు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ-గార్ల:

ఆర్‌వోబీ పనులు, రైల్వే పనుల మరమ్మత్తుల కారణంగా డోర్నకల్-గార్ల మధ్య ఉన్న రైల్వే గేట్‌ను తాత్కాలికంగా కొన్ని రోజులు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం నుండి ఈనెల 31వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మూసి వేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు కొనసాగించాలని సూచించారు. రైల్వే మరమ్మత్తుల పనుల కారణంగా గేట్ మూసివేత కు కొన్ని రోజులు ప్రయాణికులు సహకరించాలన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పీఆర్‌టీయూ వినతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

యూపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు మనుజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యుదాఘాతంతో.. ఫర్నీచర్ దగ్ధం

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం రోడ్డులో బత్తుల వెంకన్న అనే వ్యక్తి ఇంట్లో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఫర్నీచర్ కాలి పోవడంతో బాధిత కుటుంబం లబో దిబో మంటూ మొరపెట్టుకున్నారు. స్థానికులు, భాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం ఇంటి యాజమాని వెంకన్న తన భార్యతో కలిసి మిర్చి తోట కూలీ పనులకు వెళ్లగా ఇంటి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇంట్లో నుండి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు భయాందోళనకు గురై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో డోర్నకల్ అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్ని మాపకం వాహనం వచ్చేలోగా స్థానికులు మంటలను ఆర్పారు.ఇ ంట్లో ఉన్న ఫ్రిడ్జ్ షాట్ సర్క్యూట్ అయి ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి దగ్ధమై సుమారుగా రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. దగ్ధమైన ఇంటిని తహశీల్దార్ రవీందర్, ఎఈ మహేందర్ బాబులు పరిశీలించారు.

బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి: సీపీఐ(ఎం)

ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌కు గురై ఇల్లు పాక్షికంగా కాలి పోయి, ఇంట్లో సామాగ్రి దగ్ధమై ఆర్థిక నష్టం వాటిల్లిన బాధితుడు వెంకన్న కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు కోరారు. రెవెన్యూ, విద్యుత్ అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి రెండు రూ.రెండులక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడు దురేష్‌కు ఘన సన్మానం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

:కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు తెలుగు భాషోపాధ్యాయునిగా పనిచేస్తున్నటువంటి బోళ్ళ దురేష్‌కి గ్రామ పెద్దలు, యువజన నాయకులు ఘనంగా సన్మానం చేశారు. గతంలో పాఠశాల నందు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గమనించిన బోళ్ళ దురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో గత సంవత్సరం గ్రామంలోని ప్రతి ఇంటిని తిరుగుతూ పాఠశాలలో చదివే వయస్సు ఉన్నటువంటి పిల్లల యొక్క తల్లిదండ్రులకు పాఠశాల మీద నమ్మకాన్ని కలిగించి ప్రైవేట్ స్కూళ్లకు పంపడానికి గల కారణాలను తెలుసుకొని అదే రకమైన పరిస్థితులను ప్రభుత్వ పాఠశాలలో కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. .తమ యొక్క హామీకి కట్టుబడి పనిచేయడం వలన 25 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల ప్రస్తుతం 60 మందికి చేరిందంటే దానికి ప్రధాన కారకులు తెలుగు భాషోపాధ్యాయుడు బోళ్ల దురేష్, ఉపాధ్యాయ బృందం అదేవిధంగా కష్టపడి ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకాన్ని పెంచి మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలోని యువకులు నూకల వెంకటేశ్వర్లు, తండా వెంకటేశ్వర్లు, బైర్ రాజకుమార్ ఏర్పుల కుమారస్వామి, ఎసల్ల రాజకుమార్, ఎటురోజు సత్యనారాయణ, కట్ల పాపయ్య నలకుర్తి ఉప్పలయ్య, పబ్బతి సారంగం, తండ సంపత, ఏర్పుల మహేందర్, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో అరోగ్య సమస్యలు

వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్



అయోడిన్ లోపంతో అరోగ్య సమస్యలు తలెత్తుతాయని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ అన్నారు. భారతదేశంలో, అయోడిన్ లోపం రుగ్మతలు, అనారోగ్యకరమైన ఆహార పద్ధతులు ముఖ్యంగా పిల్లలు, యుక్తవయసులో గణనీయమైన ప్రజారోగ్య సవాళ్లను ఎదురుకోవడానికి ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కి (ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు) రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు అయోడిన్ లోపం, అనారోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహనను పెంపొందించడంలో, నివారణ చర్యలను అనుసరించడంలో ఈశిక్షణ కార్యక్రమము ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వారి వారి విధి నిర్వహణలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోమోమ, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్, ఔట్రీచ్ వర్కర్ కవిత మంజుల, సునీత, క్రాంతి కుమార్, సరస్వతీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మానుకోటలో గిరిజన యువతకు జాబ్‌మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఏటూరు నాగారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న మంగళవారం ఉదయం. 10గంటలకు మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాల నందు మెగా జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశి రామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనుటకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డి. ఫార్మసీ, ఏఎన్ఎం, జీఎన్ఎం, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించబడునని తెలిపారు.ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా, విద్యార్హత జిరాక్స్ ప్రతులతో 28వ తేదీ మంగళవారం ఉదయం10 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాల నందు జరుగు మెగా జాబ్ మేళా ఎంపిక కార్యక్రమానికి హాజరు కావలసినదిగా పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8330954571 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జక్కుల రాజు ఎంపిక

నవతెలంగాణ-ఇనుగుర్తి



జిల్లాలో జరిగిన 71వ సీనియర్ మీట్ కబడ్డీ తెలంగాణ అసోసియేషన్ సెలక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన జక్కుల రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెల అదిలాబాద్ జిల్లాలో 4 నుండి 7వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైనందుకు గ్రామ ప్రజలు అభినందించారు. ఎంపికైన రాజుకు గ్రామంలోని కారు పోతుల సుమన్ అన్ని విధాలుగా సహకరిస్తానని తెలుపుతూ క్రీడాకారునికి శుభాకాంక్షలు తెలిపారు.